R. No. M. 3152
LICENCE NO. 4.

Estd. 1930

జమీన్ రైతు

THE ZAMIN RYOT
THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)
సంపాదకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటం 19 సంచిక 11 | శుక్రవారం — 12-3-48 — నెల్లూరు | వెల 0-2-0

అమెరికా అధ్యక్షపదవికి మెకార్థర్

—⁂—

ప్రజలు కోరేపక్షంలో అమెరికా యునైటెడ్ స్టేట్సు అధ్యక్షపదవికి పోటీ చెయ్యడానికి తనకు ఎట్టి అభ్యంతరంలేదని జపాను లోని మిత్రరాజ్యసర్వసేనాని జనరల్ మెకార్థర్ మార్చి 9 తేది టోకియోనుంచి ఒక ప్రకటనచేశాడు. విస్కాన్సిన్ నగరజాలలోని మాడిసన్ లో ఏప్రెలు 6 తేదీని అమెరికా అధ్యక్షపదవికి అభ్యర్థుల నామినేషను జరుగబలసివున్నది. ఇప్పటికి పోటీచేసేవారలు ట్రూమన్, వేలస్, టాప్టులు.

★కాశ్మీర్ లోయ భవిష్యత్తు : లేక్ సక్సెసులో మళ్ళీ చర్చ★



కలకత్తాలో ప్రసంగిస్తూ భారతదేశ పత్రికలు పత్రికాసంపాదకుల జాతీయ దృక్పథాన్నిగూర్చి భారత గవర్నర్ జనరల్ మౌంట్ బాటన్ ప్రభువు ప్రశంసించారు

• ఆసేతు హిమాచల పర్యంతం •

★ ఇండియన్ యూనియన్ లో ముస్లింలీగు భవితవ్య
★ భారత విదేశాంగ విధానం - నెహ్రూ వివరణ
★ కాశ్మీరుకొరకు ఆంగ్లో— అమెరికన్ కుట్ర
★ ఇండియాలో నిర్బంధ సైనికశిక్షణ
★ రాజ్యాధ్యక్ష శిఫారసులు

— దేశసంచారి —

నేడు ఇండియా ఎదుర్కొనే సమస్యలలో అంతర్జాతీయంగా కాశ్మీరు అంతరంగికంగా హైదరాబాదు ప్రధానంగావున్నవి. లేక్ సక్సెసులో భద్రతాసంఘం ముందర మరల కాశ్మీరునాటకం రెండో అంకం ప్రారంభమైనది. శ్రీ గోపాలస్వామి అయ్యంగారే ఈసారికూడ మన ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించినారు. ఈ ప్రతినిధివర్గంలో షేక్ అబ్దుల్లా లేడు. కాశ్మీర్ లో నూతనంగా ఏర్పరచబోతున్న తాత్కాలిక ప్రభుత్వానికి సారథ్యం వహించబోతు న్నారు. ఆయనస్థానే కదియవాడులో సంస్థాన ప్రాంతీయ కమీషనరుగా పనిచేసిన ఎన్. ఎం. బుచ్ గారున్నారు.

31 డిశంబరు 47 లో కాశ్మీర్ విషయమై పాకిస్థానుమీద ఇండియా భద్రతాసంఘమునకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదులో ప్రధానాంశం ఏమిటంటే పొరుగు మిత్రదేశంగా పాకిస్థాన తనవిధి నెరవేర్చకుండడమే కాకుండా తన ప్రదేశంగుండా తన యొక్క పరోక్షసాయంతో ఇండియామీదకు దాడి మొదారు సర్వస[illegible]ంతో ఆధునిక ఆయుధాలతో రానిచ్చినది. ఇండియన్ యూనియన్ లో చేరుట తోనే కాశ్మీరు మనప్రాంతం అయిపోయినట్టే.

ఇండియా సెక్యూరిటీ కౌన్సిలును కోరినదేమిటి? కాశ్మీరు-జమ్ము దండయాత్రలో పాకిస్థాను మనుష్యులను ముఖ్యంగా సైనిక, నావిక, వైమానికోద్యోగులను పాలుగొననీయకుండా చేయడం దుండగీండ్రకు తన ప్రదేశంగుండా దారివ, సైనిక స్థావరాలు నిర్మించుకునే అవకాశంలేకుండ చేయడము. సైనిక ఇతర సరఫరాలు తిరస్కరించుట, ప్రస్తుత యుద్ధాన్ని పొడిగించే ఇంకా ఇతర ఏ సహాయాలు కల్పించకుండావుండుట ఇవి భారత ప్రభుత్వం కోరిన సహాయాలు.

పరిణామమంట్టే ఆలోచిస్తే సెక్యూరిటీకౌన్సిలు ఏమాత్రం ముందుకుపోయినది? ఏమీ లేదు. పాకిస్థాన్.

కాశ్మీరుయొక్క సుందరలోయ భవిష్యత్తును గురించి రెండోవరుస చర్చలు మరల ప్రారంభమైనవి. ఈచర్చలలో ఒకటిమాత్రంగా విజంగా తెలిసినది. పాకిస్థానుకు మిత్రులు జాస్తిగావుంటే ఇం

డియా కేవలం ఒంటరిగా తన వాదాన్ని సాగిస్తున్నది. ఇండియా విదేశాంగనీతివల్ల ఏ అగ్రరాజ్య కూటములలో చేరకుండడమువల్లను అదీగాకుండా సైనికంగా ప్రాముఖ్యతకల్గిన కాశ్మీరాన్ని పాకిస్థానుకు అంటగట్టితే రష్యామీద దాటొయ్య దండయాత్రలకు ఆంగ్లోసాక్సను కేంద్రంగా వుండవచ్చు ననే బ్రిటను అమెరికావారి అనుచర బృందము యొక్క అభిలాష స్వతంత్రమార్గాన్ని. ప్రత్యేక కార్యక్రమాన్ని పెట్టుకోగల్గిన ఇండియా చేతికందకుండా చేయడానికి అన్నిరాజ్యాలుకలసి పన్నాగం చేసినవి.

వసంతకాలం సమీపించేకొద్ది కాశ్మీరుయుద్ధం భయంకరరూపం దాల్చు సూచనలు కన్పించుచున్నవి. దుండగీండ్రు అదనపుబలాలతో పాకిస్థాన



సంస్థానాల ఏకీకరణ కలయిక స్వల్పకాలంలో విజయవంతం కాగలదని సంస్థానశాఖా మంత్రి సర్దార్ పటేలు ఉద్ఘాటించారు.

లోని సైనిక కేంద్రాలలో సుశిక్షితులైవచ్చి చేరుచున్నారు. వీరిని ఎదిరించి తరిమివేయుటలో భారత సైన్యానికి ఒక ప్రబల కర్తవ్యమున్నది.


దీనికితోడు కాలప్రవాహానికి అనువుగా మహారాజా తనప్రభుత్వాన్ని మార్చివేయ ప్రకటించాడు. షేక్ అబ్దుల్లా ఇంతవరకు ఎమర్జెన్సీ ప్రభుత్వం యొక్క అధినేతగావుండెను. మెహర్చంద్ మహాజన ప్రధానిగా వుండెను. ఈద్వైత పద్ధతివలన అనేకమైన చిక్కులు కలిగెను. మహారాజుకు అబ్దుల్లాకుకూడా భేదాభిప్రాయములు కలుగుచుండెను. కాని ఎట్టకేలకు ప్రజావాంఛలకు పరిస్థితుల ఒత్తిడికి మహారాజు లొంగినాడు. అసలు భారతయూనియన్ లో కాశ్మీరం చేర నిశ్చయించినపుడు మొదటి నిబంధన కాశ్మీరులో బాధ్యతాయుత ప్రభుత్వం స్థాపించవలయునదే.

• • •

ఇండియాలో నిర్బంధ సైనికశిక్షణ అమలుపరచుటకు భారతప్రభుత్వం ఆలోచిస్తున్నదని వార్త వచ్చినది. ఇది చాల అవసరమైన విషయం. ఈ క్లిష్టపరిస్థితులలో భారతదేశం పక్కాగా, నిర్భయంగా తనపాత్రను నిర్వహించుకొని ప్రపంచ రాజ్యాలలో ఒకసగర్వస్థానాన్ని అలంకరించుకోవాలంటే మన యువకులందరు సైనికశిక్షణపొంది యుద్ధానికి సన్నద్ధమవుతున్నామని ఎవరు భయపడనక్కరలేదు. శాంతిభద్రతలు స్వీయ జాగరూకత మీదనే ఆధారపడివుంటుంది. సదా జాగరూకతయే స్వతంత్రంయొక్క విలువ అనునొక ఆంగ్లసామెత కలదు.

—కొరవ 12 పేటలో

• • •



ఈనెల 14 తేది ప్రధాని నెహ్రూ నిండియావారి 'జలశప' జలప్రవేశోత్సవం జరుప విశాఖపట్టణం వచ్చుచున్నారు. వారిని ఉచితరీతిని సన్మానింప సన్నాహాలు జరుగుచున్నవి.

ఇంతప్రయాస మీకోసమే!

ఆలస్యానికి క్షమించండి.

★

మగ్గంమీదనుండి
విమాన వేగంతో
తేబడినవి,

★

ఉడుకుడుకు

బెనారస్
బెంగాల్
బెంగుళూరు

సిల్కు చీరెలు

కొత్తకొత్త అంచులు - పెద్దపెద్ద అంచులు
రంగు రంగు అంచులు

★

ధరలు తుపాకిదెబ్బ తగిలినట్లు పడిపోయాయి
అంతా మీ అదృష్టమే!

★

భారతీ మార్టు

నెల్లూరు — మదరాసు.

కృష్ణ–పెన్నారు ప్రాజెక్టు

25 లక్షల ఎకరాలు అదనంగా దీనివలన సాగుఅగును

—※—

కృష్ణా - తుంగభద్రా నదుల సంగమస్థానానికి మూడుమైళ్ళ దిగువగా కర్నూలుజిల్లాలోని సిద్ధేశ్వరం దగ్గర ఒక రిజర్వాయరు నిర్మించబడుతుంది. ఇక్కడనుంచి కుందులేరుగుండా ఒకకాలువ త్రవ్వబడుతుంది. దీనివలన కడప కర్నూలు జిల్లాలలో అనేక ప్రాంతాలు సాగుచేయబడుతవి. అక్కడనుంచి పెన్నారునదికి సోమేశ్వరం (సోమశిల) దగ్గర ఒక రిజర్వాయరు కట్టబడుతుంది. దీనివలన నెల్లూరు చెంగల్పట్టు నార్తుఆర్కాటు జిల్లాలలోని కొన్ని భాగాలు సాగుచేయడానికి వీలుకలుగుతుంది.

(1) కృష్ణా తుంగభద్రా సంగమస్థానానికి దిగువగావున్న సిద్ధేశ్వరందగ్గర ఒక ఆనకట్ట కడతారు (2) ఈ ఆనకట్టవలన రిజర్వుచేయబడిన నీటిని కడప కర్నూలులకు కాలువలద్వారా సరఫరా చేస్తారు. ఈ కాలువలు పెట్టకొండలమీదుగా కుందేరుద్వారా పెన్నారునదిలో కలుపుతారు. (2) కృష్ణానదినుంచి పెన్నారునదిలోకి వచ్చేనీటిని, పెన్నారునదినీటిని నిలవ చేయడానికిగాను పెన్నారునదికి అడ్డంగా నెల్లూరుజిల్లాలోని సోమేశ్వరందగ్గర ఒక ఆనకట్ట కడతారు. (4) ఇక్కడనుంచి నెల్లూరు, చెంగల్పట్టు, నార్తుఆర్కాటుజిల్లాలలో సాగుకు నీటి సరఫరా చేయడానికి కాలువలు త్రవ్వుతారు.

కృష్ణా రిజర్వాయరు ఆనకట్ట:—

ఇది కృష్ణానదికి అడ్డంగా 4,500 అడుగుల పొడవున నదీగర్భానికి 100 అడుగుల ఎత్తున నిర్మింపబడుతుంది. రిజర్వాయరు నీటి పరిమాణము కృష్ణా పెన్నా పరీవాహప్రాంతములు భేదించే కొండలవరుస యొక్క శిఖరానికి దిగువ 70 టి యం. ఘన అడుగులు వుంటుంది. దీనికిమీద పెన్నా రిజర్వాయరుకు తరలించడానికి మరొక 50 టి యం. ఘన అడుగుల నీళ్ళు వసతివుంటుంది. టోకు 120 టి యం అడుగులుంటుంది. దీనితో హైడ్రో ఎలక్ట్రిసిటీని ఉత్పత్తిచేయడానికికూడా అవకాశం వుంటుంది.

ఇలా రిజర్వుచేయడానికి కృష్ణానదిలో నీరు తగినంతా వున్నప్పటికి ఈ సందర్భంలో హైదరాబాదు ప్రభుత్వం కొంతవరకు అంగీకరించవలసి వున్నది.

కృష్ణానదిని పెన్నారునదితో కొన్ని కాలువల ద్వారా కలపడంవల్ల కర్నూలుజిల్లాలో చాలావరకు సాగుచేయడానికి వీలుకలుగుతుంది. వివరాలు ఇంకా తయారుచేయవలసి వున్నది. అది వియ్యాలవర్లి ఆనకట్టద్వారా కడపజిల్లాలో ఇరిగేషను సౌకర్యాలు అధికం చేయడానికి చేయవలసిన ఏర్పాటులను గురించి ఆలోచనలు జరుగుతున్నవి.

పెన్నారు రిజర్వాయరు:— నెల్లూరు జిల్లాలోని సోమేశ్వరం (సోమశిల) దగ్గర పెన్నారునదికి అడ్డంగా 1200 అడుగుల పొడవున, నదీగర్భానికి 140 అడుగులఎత్తుగ ఒకఆనకట్ట కడతారు. నెల్లూరు చెంగల్పట్టు, నార్తుఆర్కాటు జిల్లాలలో మొత్తంగా సాగు చేయదలచుకొన్న ప్రాంతాలకు కావలసిన నీటిని ఇక్కడ రిజర్వుచేస్తారు.

నెల్లూరు (ఉత్తరపు) కాలువ:- పెన్నారు రిజర్వాయరుకు రెండువైపులనుంచి కాలువలు త్రవ్వబడతవి. ఉత్తరంగా త్రవ్వబడు కాలువ దాదాపు 94 మైళ్ళ పొడవునవుంటుంది కోస్తాకు దగ్గరగా మద్రాసు. వాల్తేరు రైల్వేమార్గంలోని తెట్టుస్టేషను దగ్గర ఆగిపోతుంది. ఈ కాలువవల్ల నెల్లూరు, కావలి, ఆత్మకూరు, కందుకూరు తాలూకాలకు ఉపయోగం కలుగుతుంది.

నెల్లూరు (దక్షిణ) కాలువ:- పెన్నారు రిజర్వాయరునుంచి దక్షిణంగా నాగరికొండలగుండా ఆర్నియర్ లోయద్వారా, పూండి రిజర్వాయరు కాలువవెంబడి నాగరి, కోర్టలియర్ నదులనుదాటి తిరువళ్లూరు పడమరగా పోయి సాతియాతోపు ఆనకట్టకు పైన పెల్లూరుదగ్గర ఆగిపోతుంది. ఈకాలువ పొడవు 300 మైళ్ళు

ఈ స్కీముకు దాదాపు 50 లేక 60 కోట్ల రూపాయలు కావాలని ప్రభుత్వంలో చీఫ్ ఇంజనీయర్ అంచనావేశారు కాని, ఈమధ్య వేయబడిన అంచనా ప్రకారం 76 కోట్లు కావాలని నిర్ణయం జరిగింది.

అధునికయంత్రాల సహాయంతో ఏడు సంవత్సరాలలో ఈ స్కీము పూర్తిచేయవచ్చునని అంచనా వేయబడినా దాదాపు 15 సంవత్సరాలు పడుతుందని అనుకుంటున్నాం.

ఈ స్కీమువలన 25 లక్షల ఎకరాలు సాగుచేయబడుతుంది. ఆ సాగుకు 500 మిలియన్ల (10 లక్షం) ఘన అడుగుల పరిమాణంగల నీళ్లు కావలసివుంటుంది. ఇందులో 450 టి. యం. ఘన అడుగుల నీళ్ళు కృష్ణవల్లను 50 టి యం. అడుగులనీళ్లు పెన్నవల్ల సరఫరా కాగలదని వ్యక్తమువి. అరావియడు, పోలావు, ఇత్తారియడు, పొన్నయడు, గడిలం నదులమీదుగ కృష్ణ పెన్న ప్రాజక్టుయొక్క ద. కాలువ పోతుంది. కడప, కర్నూలు, నెల్లూరు, చెంగల్పట్టు సౌత్ ఆర్కాటు. నార్త్ ఆర్కాటు, చిత్తూరుజిల్లాలలో ఈ స్కీమువల్ల ఎక్కువ భూమి సాగుచేయడానికి వీలుకలుగుతుంది.

ఢిల్లీ వింతలు - వినోదాలు.

వరి. గర్డి- జొన్న-ఇరేకాడు ఆహారం అనగా. అలవాట్లుం వున్నది-బంగాళీలకు అతి ప్రియమైన ఆహారం. ఈ మత్స్యావతారంకోసం ప్రతి ప్రభుత్వం గొప్పగా సేకరణమార్గాలు అన్వేషిస్తుంది. ఇండియాప్రభుత్వంకూడా ఒక పెద్ద ప్లాను వేసింది, డిపార్టుమెంటును పెంచారు. తంహాదారుడు డాక్టర్ వేణిప్రసాద్ చెప్పినట్లుగా ఈ కాలము ప్రభుత్వం బలపరచింది. ఇవ్విధంబున యీ కార్యక్రమం నిరంతరాయంగా జరుగుచుండగానే. శ్రీశ్రీ బ్రిటిష్ సర్కార్ తీ తంత్రజ్ఞులు కార్యం సాధించినారని విని కికి బడరి. అదియేమని విచారించబోగా తెలిసిన విషయం ఇట్లున్నది.

హిందూమహాసముద్రంలో 8 మైళ్ల పొడవున కోస్తాలో చేపల 'శేపు' నిర్మాణమైనది. ప్రపంచంలో కల్లా ఇక్కడే ఎక్కువచేపలు దొరుకుతవట. దీనిని కనిపెట్టిన బ్రిటిష్ మత్స్యశాఖాప్రవీణులకు ప్రశంసలు నిత్యం ప్రకటితమవుతున్నవి. మంచి ఎండలలో కష్టపడి ఏదెనులో ఒక సూత్న పరిశోధన గృహం నిర్మించారు. బ్రిటిష్ మత్స్యప్రవీణ హికింగ్స్ద్వారా కృషి ఫలించి చేపలు పుష్కలంగా లభ్యమయ్యేతావు దొరికింది. ఇండియా, పాకిస్తాన్ రాజ్యాలతో బ్రిటన్ ఇకమీద చేపలబేరం చేస్తుందట. ఆదేశాల ఆహారంకొరత తీరుస్తుందట

పై విషయములు తెలియజేసినవారు బొంబై క్రానికల్ స్వంత విలేఖరి కాకపోతే ఇండియా మత్స్య ప్రవీణ్యంలో ఇంతటి గుడ్డిదర్బార్ వుందని నమ్మలేము.

• • •

శ్రీ కే. టి. షా (సుప్రసిద్ధ ఆర్థికవేత్త ప్రధమ కాంగ్రెస్ ప్లానింగ్ కమీషన్ కార్యదర్శి) ఆధ్వర్యాన కేంద్రప్రభుత్వ ఉద్యోగులందరూ తీసివేతలు కూడదనీ, వేతనములలో హెచ్చింపు, క్రమవిధానం కావాలనీ ఆందోళన సాగించుటకు సిద్ధపడినారు

• • •

ఢిల్లీ మంత్రుల కార్యాలయోద్యోగులు ఎవరూ మూడు గంటలకంటె ఎక్కువ పని చేయరనీ. టిఫిన్రూమ్లో అందరూ హాజరేననీ. కచేరీలో సగం మంది గైర్హాజరనీ. అనేకులు లా కాలేజీయం ప్రయోగించి ఒక అడుగు ముందుకువేసి, అంతకు ముందురోజే మరుసటిరోజు హాజరు వేసుకుంటున్నారనీ ఇంకా ఏవేవో ఇటువంటి నిందలు వేస్తున్నాడొక విలేఖరి. ఇందులో నిజమెంతో, అబద్ధమెంతో!



Apply for Booking Andhra & Ceded:-
Messrs.
Poorna Pictures,
Gandhinagar, Bezwada.

For other Territories Apply:-

Messrs
Swarnalatha Pictures
Ltd.
Head Office,
39, Mungamurivari St. Nellore

Messrs
Swarnalatha Pictures
Ltd,
Production Office,
No. 1, Car Sreet, Saidapet.
Madras.

చిత్రజగత్

"వల్నాటియుద్ధం" చిత్రసమీక్ష

నిర్మాతలు : కాంచాస్థిసన్స్
మాటలు, పాటలు : సముద్రాల
దర్శకుడు : ప్రకాశ్
తారాగణం : కన్నాంబ, లింగమూర్తి, వరలక్ష్మి, -డాక్టర్ సుబ్బారావు, నాగేశ్వరరావు, తదితరులు.

ఆంధ్ర ప్రేక్షకులోకంలో ఎనాళ ప్రచారంగల గాథ వల్నాటిచరిత్ర. కవిసార్వభౌముని లేఖినీగౌరవాన్ని పొందిన వీరచరిత్ర అది. ఆంధ్ర చరిత్రలోని ఒక అమూల్య రత్నాన్ని చలనచిత్రం చేసినందుకు నిర్మాతలు అభినందనీయులే కానీ పేరు విన్నప్పుడు కలిగిన ఉత్సాహం సినిమాను చూచినప్పుడు తృప్తిపొందదు. ఇదే మనప్రశ్న ఈ [illegible] చూస్తే అనుకున్నంత ఉత్తమంగా వల్నాటి [illegible] తయారుకాలేదనే చెప్పాలి. అందుకు నిర్మా [illegible] కారణాలెన్నైనా చెప్పవచ్చు. కానీ [illegible] ఉండే వారాపాఠమీరిని చాటించడం ధార్మం [illegible]

చారిత్రాత్మకచిత్రం విజయవంతంచే [illegible] కష్టమే. అందులో దేశంలో ఒకభాగమైన వల్నాటి మాత్రం సంబంధించిన గాథను [illegible] యంగా చేయటం కష్టతరం. ఈ [illegible] లకు కలిగే ఆర్థిక, సాంకేతిక సమస్యలు [illegible] రుల సానభూతితో పరిశీలించిన [illegible] యవంతం కాదనాలి. కారణం [illegible] న వల్నాటిచరిత్ర చదివి రసా [illegible] వరు: ఉత్తమ కావ్యలక్షణం [illegible] భాగానికిమాత్రమే రసామధురి [illegible] కనుక కవిసార్వభౌముని [illegible] ఫుంటే ఇంతకంటే మం [illegible] దేమో!

పోనీ కవిగారు [illegible] చదాం. కానీ [illegible] అసంపూర్ణత కని [illegible] కాలానికి [illegible] పుంది. [illegible] సాంతంత్ర్య [illegible] భయంకర వాతావరణ [illegible] దాన్ని [illegible] వల్నాడు మాత్రే మన [illegible] అంతటి భయం [illegible] మైన సమస్యలను [illegible] మన [illegible] గాని [illegible] కళ్లఎదుట [illegible] [illegible] చూస్తున్నప్పుడిది ఒక [illegible] పిరగాథ అన్న పుద్రేకం [illegible] ఏదో పుక్కిటిపురాణం చూ [illegible] స్తుంది. ముఖ్యంగా వల్నాడును రెండు [illegible] చేసినదృశ్యం మనం మొన్ననే అనుభవించిన మాతృదేశఖండన బాధను జ్ఞప్తికికూడా తేలే కుంది. మొత్తంమీద యావనాశనమంతా స్వార్థపరుల మహావేశాన్ని పుపయోగించుకొన్నందువల్ల జరిగిందని ప్రేక్షకుల హృదయాంలో నాటలేకపోయారు. కనుక చిత్రప్రయోజనం శూన్యమైంది.

చిత్రం సాంకేతికంగా గొప్పస్థాయిని పొందిందా అంటే అదీలేదు. పదిసంవత్సరాలకు పూర్వం సినిమాలాగుంది. యుద్ధదృశ్యాలు సికందర్ మొదలైన సినిమాలలో [illegible] చాలా ఆపహాస్యంగా వున్నాది [illegible] సంభాషణలుగూడా నటుల అసమర్థతవల్ల చాలా [illegible] ముఖ్యంగా గోవిందరాజులు [illegible] ఇకనైనా సినిమారంగానికి ఒక్క [illegible] వైద్యం చూచుకోవచ్చు. ఎందుచేతనో [illegible] చాలా కర్ణకఠోరంగా వుంది [illegible] తెలిపింది. పేవేష [illegible] మెరుములు. గగ్గయ్యగారు చేసిన [illegible] ఈ చిత్రంలో ఆమె [illegible] సమర్థతోచేసి మెప్పించి [illegible]

లింగమూర్తికూడా యీచిత్రంలో తన్నుతన్నా [illegible] అది చిత్రప్రభావమే అనాలి. వరలక్ష్మి [illegible] పాడుతుంది. విగ్రహం పర్వాలేదుకానీ ము [illegible] త్రం చెక్కుముక్క. నాగేశ్వరరావు [illegible] చంద్రుడుగా అంతకన్నా ఏమిచేసే [illegible] కాశంలేదు. నలగామరాజు చేతగాని [illegible] అనిపించుకున్నాడేగానీ మూర్ఖైనా స్వస్వంగా [illegible] లేకపోయాడు. నిజంగా నలగామరాజు [illegible] కొన్నాగ్యుడుకాదు కన్నయ్య కేవలం [illegible] పేనాని అది [illegible] పేనాని బావ్యత [illegible] ప్రేక్షకులు నవ్వారు. [illegible] దాటుతుంది. పాట [illegible] కవిసార్వభౌమునిదగ్గర [illegible] మంటుందరా! హాయిఅనిపించింది [illegible] సహగమన, దృశ్యాలు కొం [illegible] కదలించినవి. మాంచాలను [illegible] గర్విస్తుంది. ఆ గొప్పతనం [illegible] లేదు. బాలచంద్రుడిలో రణవీర [illegible] రక్తతిలకం దిద్దేటప్పుడు [illegible]

సంపాదక లేఖలు:

ఉప్పుధర నిర్ణయం

కేంద్రప్రభుత్వంచే గతసంవత్సరం ఉప్పుపై పన్ను తీసివేయబడ్డది. కాని ఏమి ప్రయోజనం - అందరు! ఆ ఫలితం అనుభవంలోకి రాలేకపోయింది. ఏనాటి అంతకు తక్కువధరలకు [ప్రత్యేకధరకు] ప్రజలకు దొరకిందికాదు

ప్రస్తుతం ఉప్పుయొక్క-చిల్లర - హోల్ సేల్ [illegible] 1.కి రు 0—0—8 లు. కట్ట 1.కి [illegible] వంతున నిర్ణయించి సదరు విషయం [illegible] యబడచేసేందుకు గ్రామాల్లో దండోరాం [illegible] ంచింది.

[illegible] అంగడిలోగాని ఈధరకు ఉప్పు దొరక [illegible] చిల్లరగా శేరు 1.కి 0—2—0 లను మొత్తం 1—[illegible]—0 కు 10 శేర్లున్న దొరుకుతుంది. ఈ [illegible] అధికారులకు తెలిపితే అలా అమ్మినవారిపై [illegible] తీసుకుంటారు.

[illegible] వ్యాపారస్థుల అడిగితే "తమకు కంట్రోల్ రేటుకు సప్లయి చేయటము లేదనీన్నీ కట్ట 1.కి రు 5—10—0 ల వంతున Whole Sale Dealers సప్లయి చేస్తున్నారనీన్నీ చెప్తారు.

చిల్లర ధరలు నిర్ణయించి Whole Sale రేటు ప్రజలందరికి తెలిపి ఆ నిర్ణీత రేటుకంటె ఎక్కువ పెట్టికొనవద్దని తెలిపే ప్రభుత్వం—కొఠార్ల నుండి తయారైన ఉప్పునంయు తన స్వాధీనంలో వుంచుకొని ఏమ్మట కంట్రోల్ రేటుకి రీటైల్ డీలర్లకి సప్లయిచేసి తర్వాత ఈవిధంగా ప్రచారంచేయరాదా? అనావశ్యక ప్రచారంలో వహించకుండా, వహించేందుకు ప్రయత్నించకుండా, గ్రామాల్లో చిల్లర వ్యాపారస్థులకు—టోకుప్రజలకు మధ్య వైషమ్యాలు వ్యవహారాలు పెరుగేందుకేనాయా" కంట్రోల్ రేట్లు" తెలియ బరచటమూ ధరలు నిర్ణయించేదుకు ముందు అవసరలకు వ్యాపారస్థులకు అందజేయవలయునదే బాధ్యత వహించవలసినది ప్రభుత్వముకాదా? అవిరంగా కాకపోయినా గవర్నమెంటు ప్రత్యేకంగా కొట్లు పెట్టి పక్రమ ధరలకు సరుకు సరఫరాచేసేందుకైనా ప్రకమం ప్రయత్నపడాం.

—వల్లూరు రమణారెడ్డి, తెనాల.

అనుకున్నా [illegible] చిత్రానికిముందు కథను [illegible] తెలుపవలసూ ఉపోద్ఘాతం వుంచడంలో [illegible] మంచిపనిచేసారు.

[illegible] ఆంధ్రదేశ కీర్తిప్రతిష్ఠలను శాశ్వతంగా నిలిపా [illegible] గాథను యింత చులకనగా తీసుకొని [illegible] పేలనంచేసారునిర్మాతలు. ఇకనైనా మన [illegible] రు చారిత్రాత్మకాలు తీసుకొని తలవంపులు [illegible] కుండుగాక.

— ఆత్రేయ.

సరిహద్దు కమిషన్లు

ఇటీవల ఆంధ్ర కేరళ కర్ణాటక తమిళ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు సమావేశమై ఈ నెలాఖరులోగా ఈ నాలుగు భాషాప్రయుక్తరాష్ట్రాల సరిహద్దుల నిర్ణయానికి ఆయారాష్ట్రాంతంలో ఒక సరిహద్దు కమిషన్ నియమించాలని నిర్ణయించారు. ఏప్రెలు ఆరంభంలో ఇవి పని ప్రారంభించగలవు.



సక్రమ నీటి వసతులులేక మూడేండ్లకోసారి క్షామంతో బాధ

★పడుతున్న కావలి రైతాంగంలో అపూర్వ సంచలనం★

ఫిబ్రవరి 7 వ తేది కావలి తాలూకాలో ఒక జ్ఞాపకముంచుకోతగిన దినము. ఇదిగో వచ్చె, అదిగో వచ్చెను అని ఆలోచించు సంశేహాస్పదమైన వర్షపాతముమీద ఆధారపడి పంటకు ఆశపడిన కావలి తాలూకా ప్రజలం కానారు అశాన్వేతమైన దినము.

కావలి తాలూకా ఇరిగేషన్ మహాసభ మహోత్సవముగ సలంకరించబడిన నెహ్రూ టాకీసు థియేటరు యందు బెజవాడ రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన 7 వ తేది మధ్యాహ్నము 4 గంటలకు ప్రారంభమైనది. పదిహేను తాలూకా అన్నిప్రాంతములనుండి పదివేలమంది రైతులు హాజరైరి. ఏర్పాట్లన్నియు దివ్యముగా జరిగినవి.

ఆర్థిక శాఖామాత్యులు గౌరవనీయులు బెజవాడ గోపాలురెడ్డిగారు, పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి భక్తవత్సలంగారు, చీఫ్ ఇంజనీరు వెంకటాచారిగారు, సూపరింటెండింగ్ ఇంజనీరు తిరుమలయ్యంగారలు వేదికను అలంకరించిరి.

ఆహ్వాన సంఘమున కార్యదర్శిగా దొడ్ల వెంకట్రామిరెడ్డిగారు, మంత్రులకు ప్రత్యేకాహ్వానితులగు పి. డబ్ల్యు. డి. ఉన్నతోద్యోగులకు, ప్రేక్షకులకు స్వాగతమిస్తూ ప్రసంగించిరి.

ఆహ్వాన సంఘాధ్యక్షుని ఉపన్యాసం

కావలి తాలూకా వ్యవసాయసంఘమువారు మీ కెల్లరకు మనఃపూర్వకమైన స్వాగతము ఇచ్చుచున్నారు. మీ ఆహ్వానమంగీకరించి మా సంగతులను వ్యయముగా వినుటకై మీ అమూల్యకాలమును వధ్యతాయు చేసుకొని ఇందు వచ్చినందులకు మీకెంతయు కృతజ్ఞులము.

గాంధీ నిర్యాణమునకు సంతాపం.

పూజ్యులైన మన నాయకుడు మన దేశముకు మన ప్రేరీపము అయిన శ్రీ గాంధీ మహాత్ముడు హఠాత్తుగ అస్తమించడం సంభవించెను. ఈ కఠోర వార్త దేశమునెల్ల గాఢాంధకారమున ముంచెను. ఆ కారణమున మా యిచ్చునట్టి స్వాగతము మా తలంచిన రూపము దాల్చలేమికి చింతిల్లెదము.

జిల్లా ప్రత్యేకపరిస్థితి.

తొలకరిన్ని ఈశాన్యమునుండివచ్చును. రెండవది వాయ అగ్నేయమునుండి వచ్చును. భోజనవంక్తి యందు కడ్డకెరివేటివాని సౌభాగ్యమునకు మనజిల్లా పాత్రైయున్నది. ఈ అల్పవానలు సకాలమునకు కురియుటలేదు. అందువలన జిల్లాలోని మెట్ట వా వెల్లా ప్రాంతములలో మూడేండ్లకు ఒకసారి నష్టమగుచున్నది.

నీటివసతులను కోరిందుటకు ప్రత్యేకశాఖ, మైనర్ ఇరిగేషన్ - పబ్లిక్‌వర్క్సు శాఖలను మేళవించుట, అంతర్గత జలవాహినులను వినియోగించుకొనుట. ఇరిగేషన్ స్కీములలో నేడుండు రివెన్యూ - పబ్లిక్‌వర్క్సు శాఖల ద్వైతపెత్తనం మాన్పించుట, తటాక పునర్నిర్మాణం, ఎరువుల వ్యవసాయపనిముట్లు, విద్యుచ్ఛక్తిసరఫరా, దియ్యం రవాణానిర్బంధం తొలగటం, కూలినాలికి గింజదొరకుటకు న్యాయధర స్టోర్సులు.

కావలి రైతాంగం కోర్కెలు



మంత్రి గోపాలురెడ్డిగారు



మంత్రి భక్తవత్సలంగారు

ప్రభుత్వపు ఔదాసీన్యం

ఈజిల్లాదురవస్థ ఇట్టిదని ఎరింగియు దీనిని నివారింపకలిగిన శక్యతకలిగియు ప్రభుత్వంవారు ఉదాసీనత చూపించుచున్నారు. ఈవిధానమందు మార్పు రావలయును. జిల్లాలోని జలాధారములను వినియోగించుకొని సత్వరముగ నీటిపారుదలవసతులను కల్పింపవలయును.

పెద్దప్రాజెక్టులు — చిన్నప్రాజెక్టులు సమన్వయం కావలెను

ప్రభుత్వమువారు నీటిపారుదలవసతులను కల్పించుటలో తటాకనిర్మాణమునకు ప్రాముఖ్యతనివ్వవలెను. కృష్ణా—పెన్నారువంటి భారిప్రాజెక్టుల నిర్మాణమువరకు ఈకార్యముల ఆపివుంచుట ప్రమాదం.

ఈక్రిందిమార్పులు అవసరం

నీటివసతుల పరిశోధించుటకు ప్రత్యేకశాఖ. ఆ శాఖ కార్యక్రమాలు ప్రత్యేకపరచవలయు, వాటిపరిశములను ప్రకటించుట. మైనరు ఇరిగేషన్‌శాఖను, పబ్లిక్‌వర్క్సుశాఖను మేళవించుట, అంతర్గత జలవాహినులను శోధించుట, ఇరిగేషన్‌స్కీములలో కొంత రివెన్యూ, కొంత పబ్లిక్‌వర్క్సుశాఖకు పెత్తనమిచ్చు ద్వైతపద్ధతిని మాన్పించుట మొదలగుమార్పులను ప్రభుత్వమువారు వారివిధానములో గావింపవలయును.

ఉప్పుటేరుస్కీము

ఈ స్కీముకొఱకు కావలితాలూకా రైతులు గడచిన అర్ధశతాబ్దముగా ఆందోళనము చేయుచుండిరి. ఏదోఒక సాకుచెప్పి ప్రభుత్వంవారు కాలయాపనము చేయుచుండిరి. పెదపవనినుండి కావలిచెర్వుకు ఈ పిటిసరింపి 18 గ్రామములను సస్యశ్యామలము గావింపకోరెదము.

ఇతరాలు

కూలినాలిచేయు వారికి సరసమైన ధరలకు గింజ దొరకుటకు న్యాయధర స్టోర్సును, పంటల మార్పిడెలకు ముందుగారావు గావున శిస్తువసూలు ప్రారంభమును ఫిబ్రవరినుండి మార్చినెలకు మార్చుటను ప్రభుత్వంవారిని నేను కోరుచున్నాను.

స్వాగతపత్రములు

కావలి వైశ్య సంఘమువారు మంత్రులకును బెజవాడ రామచంద్రారెడ్డిగారికిని స్వాగతపత్రము సమర్పించిరి. వేగూరు వెంకటసుబ్బారావుగారుకూడ పౌరుల తరఫున ప్రముఖులెల్లరకు స్వాగతమిచ్చిరి.

మెమొరాండం

మంత్రులకు వెన్నెలకంటి అప్పారావుగారు ఒక మెమొరాండం సమర్పించినారు. అందులో తాలూకాలోని సాగుబడి భూములు వరిపైర్లకు తప్ప ఇంకే పైరుకీ పనికిరాదని వర్షపాతమువల్ల చెరువులు నిండుటవల్ల సేద్యము సాగవలయుననియు ప్రతి చెరువు క్రింద ఆచెర్వు పరిమితికిమించి ఆయకట్టు పెరిగినదనియు త్వరలో ఉప్పుటేరుస్కీమును అమలు పరచియు, తదితర చెరువులను బాగుచేయించియు (కొత్తదిన్నె. ఉలవపాళ్ళ) కావలి తాలూకాయొక్క ఆహారకొరతను నివారించవలయుననియు వుండినది.

భక్తవత్సలంగారి ప్రసంగం

నేను యిక్కడి జమ అయివున్నటువంటి సమూహాన్ని చూస్తె వారి అత్యవసరాలను రైతుల బాగుకొరకుగా మేలుకొని కృషిచేస్తున్నారని తెలియుచున్నది. నేనిప్పుటికి వచ్చినది కేవలం నాయిను మాటల వుపన్యసించుటకు కాదు. రైతుల కష్టాలను అవసరాలను, ప్రత్యక్షంగా తెలుసుకొని, అవగాహన చేసుకొని నివారణోపాయాలను ఆలోచించుటకు గూడ ఆర్థిక మంత్రి. చీఫ్ ఇంజనీర్లగార్లుకూడ ఈవారు యిచ్చటవుండుట చాలముదావహము.

స్వతంత్రం సంపాదించినతర్వాత నేనుచేసినటువున్న రాచకీయాల కర్తవ్యమనోద్ధరణమాత్రమే.

ఇరిగేషన్ ప్రాముఖ్యత

నేడు మనం ఆహారకొరతను ఎదుర్కొంటున్నాం. మనకు కావలసిన ఆహారాన్నంతా మనం పండించుకొని స్వయంపోషకం కావాలంటే ఇరిగేషన్ వసతుల అభివృద్ధిచేసుకోవాలి. ఆ విధంగాచేస్తేనే రైతుయొక్క జీవనస్థాయిని హెచ్చింపునేయగలం.

తటాకపునర్నిర్మాణం

ప్రథమంలో తటాకపునర్నిర్మాణం అత్యవసరమైన కర్తవ్యం. దీనికి ప్రత్యేకశాఖను ప్రవేశపెట్టబోతున్నాను. దీంట్లోవుండేటువంటి కానవసంబంధమైన చిక్కులను ఎదుర్కొనుటకు ఒక సమగ్రమైన చట్టాన్నికూడా ప్రవేశపెట్ట ఆలోచిస్తున్నాం.

చిన్న స్కీములు

పెద్దస్కీములు ప్రవేశపెట్టుటకాలోచిస్తున్న కారణంచేత చిన్నస్కీములను ఔదాసీన్యం చేస్తున్నారన్న అపోహ ఒకటిగలదు. ప్రభుత్వంవారు రెంటిని సమన్వయించి రెంటిని వాటివాటి అవసరాన్నిబట్టి అమలుపరుచుచునేవున్నారు

ప్రతిస్కీముకు సమగ్రపరిశీలన అవసరం

ప్రాజెక్ట పరిశీలన ఎందుకాలని కొందరు అడుగుచున్నారు. పరిశీలన చెయ్యకనే వ్యయంచేయడం చాల ప్రమాదకరం. ప్రజాధనం వెచ్చించేటప్పుడు చాల జాగ్రత్తగా, పొదుపుగా ఖర్చుపెట్టాలి. అందుచేత సమగ్రమైన అన్నికోణాలద్వారా పరిశీలనజరిగితీరాలి. కాని ఎక్కడా అవసరానికంటే ఎక్కువగా ఆలస్యంకాకుండ చూస్తున్నానని ప్రభుత్వం తరఫున హామీయిస్తున్నాను.

మహాసభ అన్నివిధాల జయప్రదంకావాలని నేను ఆశిస్తున్నాను.

అధ్యక్షోపన్యాసం

తరువాత శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు అధ్యక్షోపన్యాసం గావించారు.

ఎన్నికలకాలంలో ఓటరులకు చాలామేలు చేసిరి గిస్తామని నాయకులెన్నో ఆశలు కల్పించారు. వాటిని చెల్లించుకునేకాలం వచ్చింది. మనకున్న పరిమితులను బట్టి దరిద్ర్యనంపత్తిబట్టి ప్రజలకు వారు కనీస సౌకర్యాలనైనా కలిగించాలి.

తీవ్రమైన క్షామాన్ని నేడు మనం ఎదుర్కొంటున్నాం. ఈ క్షామదేవత బారలనుంచి తప్పించుకోవలసిన జవహర్లాల్ నెహ్రూ చెప్పినట్లు వుత్పత్తినైనా చేయాలి లేక మరణించెదం.

ఈ అధికోత్పత్తికి ప్రభుత్వందోహదం చేయవలెను. నీటిపారుదల వసతులను అధికంచేయవలెను.

డీకంట్రోలు

మహాత్మగాంధిగారి పుణ్యమున మనకు కంట్రోలు బాధ తొలగినది. కాని ఇంకా ఈ కంట్రోల్సును పూర్తిగాతొలగించలేదు తాలూకామంచి తాలూకాకు, మిగులుప్రాంతమునుంచి తగ్గుప్రాంతమునకు ఇంకా రవాణా నిర్బంధాలున్నవి అందువలన చాలాయిబ్బందులు రైతులకు కలుగుచున్నవి

ప్రభుత్వ సేకరణ

ఇది యిదివరకుండ వున్న కొద్దిపంటను స్థానికావసరాల వెన్కరించి ప్రభుత్వంవారు సేకరించి యితర స్థలములకు ఎగుమతిచేయుచున్నారు. ఈనిర్బంధాలనంతా తొలగించి రైతులకు సక్రమ ధరం నివ్వాలి.

వ్యవసాయ పనిముట్లు

అధికోత్పత్తి సక్రమంగా జరగవలెనని వ్యవసాయదారులకు పనిముట్లు కావాలి వుత్పత్తి సాధనములేక సాధ్యంకాదు. వ్యవసాయశాఖ ఈ విషయంలో తృప్తికరంగా ప్రవర్తించలేదు. రైతులకు సహాయమునిచ్చుటకోనిచ్చి దానిదాను ఒక వాణిజ్య సంస్థగా మారుచున్నది.

ఎరువులు సరఫరా కావాలి. బావులద్వారా వ్యవసాయం జరుగుటకు విద్యుచ్ఛక్తి సరఫరాకావాలి.

నెల్లూరు థర్మల్‌స్కీము

నెల్లూరు థర్మల్‌స్కీమును ప్రభుత్వమువారు అంగీకరించి అమలుజరుపుటకు నిశ్చయించుట ముదావహము కాని ఇది త్వరగా పూర్తయి రైతుల అవసరాలు తీర్చగలరని నమ్ముచున్నాను.

ఆ భూమిలో అంతర్గత వాహినులను వుపయోగించుటకు ప్రభుత్వంవారు ప్రయత్నించాలి. కొన్ని సంవత్సరాలక్రితం సంయుక్తపరగణాల ప్రభుత్వం నీటి విషయంలో కొంత కృషిచేసింది.

—కారవ విలేకరి

పెండ్లిపిలుపు

ఆర్యా!

స్వస్తి శ్రీ సర్వజిన్నామ సంవత్సరంలో జరుగు వివాహ మహోత్సవము లన్నిటియందును తాము బంధుమిత్రముగ పాల్గొను నప్పుడు తమ వస్త్రాలంకరణ నిమిత్తం ఆ ముందు దినమే మా దుకాణమునకు వచ్చియుండి వధూవరుల నాశీర్వదింప తరలి పోవలసిందిగా ప్రార్థన.

తమ విధేయులు,

రాయవరపు శంకరయ్య & సన్సు,

ట్రంకురోడ్డు—నెల్లూరు

జమీన్దారీ రద్దుబిల్లు : జాయింటు సెలక్టుకమిటీ విచా[రణ]

పి. వి. సుందరవరదులుగారి సాక్ష్యం

జమీందారు రద్దు బిల్లును పరిశీలించుటకు నియమింపబడిన శాసనసభా సభ్యుల జాయింటు సెలెక్టు కమిటీ సభానాయకులు, డాక్టరు వి. సుబ్బారాయుడుగారి అధ్యక్షతక్రింద 25 తేది సా॥ 4-30 గంటకు సమావేశమైనది. ప్రధానమంత్రి రామస్వామిరెడ్డిగారు, వ్యవసాయమంత్రి మాధవమీనన్‌గారు, పబ్లిక్‌వర్కు శాఖామంత్రి భక్తవత్సలంగారు, రెవెన్యూమంత్రి వెంకట్రావుగారు ఇతర శాసనసభ్యులు హాజరైయుండిరి. కరుణాకరుగారు లేకపోవడం ఆశ్చర్యముగానే వున్నది. డాక్టరు లక్ష్మణస్వామిమొదలియారు, మీర్జాపురం జమీందారు, అత్మూరు గోవిందాచార్యులు, శ్రీ వెంకటనారాయణరెడ్డిగారు సాక్ష్యపరీక్షలో క్రొత్తనైనారు. శ్రీ పి. వి. సుందరవరదులుగారు రైతుపక్షమున విచారింపబడిరి.

జమీన్‌రైతు అధీనములో న్యాయరీత్యా, అనుభవరీత్యా వున్న యావత్తు వ్యవసాయభూమి ఆయా రైతుకే భుక్తముగావలెననిన్నీ, రైతు పొలముగట్లలోను, గడ్డిమల్లోను అధార, అనుభవముల ననుసరించి ఆయా రైతుకే స్వత్వము గల్పింపవలయుననిన్నీ, ప్రస్తుత రైత్వారీపద్ధతిలో వున్నలోపములను మరల జమీందారీ ప్రాంతములో ప్రవేశపెట్ట రెవెన్యూ ఉద్యోగస్తులు ప్రతిదిన తోక్యపుచకాస్కారమివ్వగూడదనిన్నీ, ఉత్తరువులేనిచాయి, శివాయిజమ, బ్యాలిశాల్యాండు వగైరా భూములకున్ను, పారంపర్య హక్కు ననుసరించి రైతాధీనములో పట్టాభూమికి పరిక్కనగోభూమికిగ్రిందనుండు కంచెలకున్ను ఆయా రైతులకే పట్టా యివ్వవలెననిన్నీ, ఎస్టేటు ల్యాండు అక్టుక్రింద రైతుకు సంక్రమించవలెను యావత్తుహక్కులున్ను క్రొత్తశాసనములో నిర్వచింపబడవలెననిన్నీ శ్రీ సుందరవరదులుగారు వాదించారు. రైతు పట్టాభూమిలోగాని, పరిక్కభూమిలోగాని, స్వంతఖర్చుతో బావి వగైరాలు త్రవ్వించినా, యితర జలాధారాలు కల్పించుకొన్నా గట్టితీర్పు వగైరా అభివృద్ధిపనులు చేసి భూమి శక్తిని, రూపాన్ని, ఉపయోగాన్ని హెచ్చుచేసినా ఆ కారణముచేత హెచ్చుశిస్తు విధింపరాదనిన్నీ, యే యుక్తమగు కారణముచేతగాని యిప్పుడున్నశిస్తు, రైత్వారీశిస్తుకంటె తగ్గియున్నపక్షములో ఆ తక్కువశిస్తే అమలులో నుండవలెనని కోరిరి. 1944 వ సంవత్సరపు మద్రాసు 1 వ ఆక్టుక్రింద జమీందార్లు యిచ్చియుండు సెంపరరీపట్టాలను శాశ్వతపట్టాలుగా అంగీకరించవలెనేగాని వ్యవసాయాభివృద్ధి సమగ్రి ఆహారోత్పత్తి జరగదని చెప్పిరి. అందుపై పలువురు సభ్యుల ప్రశ్నలకు జవాబు చెప్పిరి.

ప్రధాని ఓ పి. ఆర్:- జమీందార్లిచ్చిన టెంపరరీ పట్టాలను శాశ్వతపట్టాలుగా మార్చమన్నారే, గవర్నమెంటువారుగూడా రైత్వారీ భూములలో శాశ్వత పట్టాలను యివ్వటలేదని మీరెరుగుదురా?

వి పి యస్:-ఎరుగుదుము. కానిప్రభుత్వమువారి పద్ధతి న్యాయమైనది నలదైనదీ, లక్ష్యసిద్ధికను కూలమైనదా అని నేనంగీకరింపను. ఏదెల్టాప్రాంతాలలోనో టెంపరరీగా ఏ ఖచ్చితేక మెటనే పొలమును సాగుకు నొసంగుటకు బహుశా యీపద్ధతి వుపకరించుచేమోగాని, సామాన్యపరిస్థితులలో యీ టెంపరరీ పట్టాలవల్ల రైతు తగుపెట్టుబడితో భూమిని శాశ్వతముగ అభివృద్ధిగావించి, ఆహారోత్పత్తి పెంపు పరిస్థితికి తీసికొనివచ్చుటకు తగు ఆసక్తి కలుగదు.

సుబ్బరాయుడు:- రైతు టెంపరరీ పద్ధతిని యెరిగియే ప్రవేశించినాడుగదా? అందుచేత యిప్పుడతనికి జరగబోవు క్రొత్త అన్యాయమేమియు లేదుకదా?

పి వి. యస్:- టెంపరరీ పరిస్థితిని రైతు యెరిగియున్ననూ, మరల జమీందారులతో బేరాలు సాగించు పూర్తిహక్కు సంపాదించుకున్న ఆశ లతనికి లేకపోలేదు, మరియొక విషయము, గవర్నమెంటువారు నా సలహాను అంగీకరించినచో జమీందార్లే అట్టి పరిపూర్ణ ఆస్తియా హక్కును క్లాకమార్కెట్టు చేయుటకు యిచ్చటికూడ అవకాశముగలదు. అందుచేత నాసలహా అంగీకరించబడియెడల యిటు ప్రభుత్వానికి లాభములేదు అటుప్రజకుగా, వ్యవసాయానికి లాభములేదు. సర్వ జమీందారుకు లాభముగదా గును. యిట్టి పర్యవసానమునే ప్రభుత్వమువారు కానసభ్యులు కోరవచ్చునుకొందును,

సుబ్బారాయుడు:- అదినదే.

మంత్రి వెంకటాత్రిపు:- జమీందార్లు తమస్వంత ఆధీనమందుండు అట్టి పట్టాలు సమూహపరచి యున్న యెడల యేమందురు?

పి వి యస్:- జమీందార్లు స్వంతఅనుభవములకు పట్టాలిచ్చియున్నచో వాటిలో రాజ్యాలిక్కపు హక్కులు కల్పించియుండవు. శాశ్వతహక్కునే యిచ్చియుండును. ఒకవేళ యిచ్చియున్ననూ, అభూమి ఆయా పట్టాదారుసాగులోనుండి, పంటలకు విలువమైయున్నచో యితరుల హక్కులకు భంగము లేనంతవరకు వాటిని రద్దుచేయుట సిద్ధాంతరీత్యాగాని, వ్యవసాయాభివృద్ధిదృష్ట్యాగాని, న్యాయము గనిపించుటలేదు

వెంకటేశ్వర్లు:- అట్టిపట్టాలకు నిర్దిష్ట నిర్ణయమైనా వుండవలెనా? దరిదలు. నీదవారలనే షూత్రాన్ని అన్వయింపజేయవలెదా?

పి వి. యస్:- ఈవిషయంలో నాయభిప్రాయాల ఆధరణసాధ్యాన్ని, అంగీకృతమైన న్యాయసూత్రాలే అనుసరిస్తవి. నిర్దిష్ట సిద్ధాంతమంటే ఒకవిధముగ ఆ స్థిరమైన సిద్ధాంతమన్నమాట. ఈసమస్య అఖిలభారతదేశదృష్ట్యా, అన్నిరకాల ఆస్తులదృష్ట్యా జాతీయ అవసరదృష్ట్యా చేయవలసినదేగాని, జమీందారీల రద్దునెపముతో రైతుల హక్కులను పరిమితిచేయటాదుట తప్పు అదిన్నీ గక ధనికులని, పేదవారని, నిర్ణయించుటకు ప్రమాణములేదు. కొలతబద్ధ నిర్ణయింకాలేదు. మొత్తంమీద యీదేశంలో పాశ్చాత్యదేశాలవలెనే వుండే ధనికుల సంఖ్య చాలాకొద్ది. చాలామట్టుకు నోటికి, చేతికి చాలి, చాలనివారే.

మంత్రి మాధవమీనన్:- ఇప్పుడున్న శిస్తుకంటె నిర్ణయింపబోవుశిస్తు హెచ్చుకాగూడదన్నారే జమీందార్లిచ్చిన తక్కువరేట్లునలవైనవా? కావా? అని నిర్ణయమెట్లు?

పి. వి. యస్:- అందుకు యిప్పటి ఎస్టేటుల్యాండు ఆక్టు 28-వ సెక్షన్‌క్రిందనే సర్వసమ్మతమైన పద్ధతిని మన పూర్వీకులు అంగీకరించియున్నారు. ఆ సూత్రదృష్ట్యా కోర్టులో లేక సెటిల్మెంటుఅధికార్లు నిర్ణయించేటట్లు ఆక్టులో అవకాశమేర్పరుపవచ్చును.

వెంకటేశ్వరా (రెవిన్యూకార్యదర్శి) బిల్లులోని క్లాజ 8 (౯)ని తీసివేయుమని మీ మెమోరాండంలో వ్రాసినారే? అందులో భాషాపరంగా ప్రమాదగలదని ప్రభుత్వమున్న గుర్తించింది. అయితే జలాధారాలవగైరాలలో గవర్నమెంటువారు తమ అధికారమును చెలాయించుటకు ప్రస్తుతపు యెస్టేటుల్యాండు ఆక్టులోని కొన్నిసూత్రాలు నరికట్టుటకు యిట్టిసూత్రమొకటి అవసరముకాదా?

పి. వి. యస్:- ఇరిగేషన్‌విషయంలో ప్రభుత్వమువారికి కొంతవరకు స్వేచ్ఛాధికారాలు అవసరము కావచ్చు. అందుకు బిల్లులో స్పష్టంగా చెప్పి అధికారము తీసికొనడము న్యాయముగాని, రైతుకున్న హక్కులన్నీ యిదిమొదలు ప్రభుత్వమువారికి సంక్రమిస్తాయని, జమీందార్లపై యిట్టిపరిస్థితులలోగాని రైతుకు వ్యవహారకారణ ముందరాదనుటలో న్యాయముకాదు.

యస్. యస్. వరదాచారిగారు:- మీ ఉద్దేశముతరువాత దేవస్థానపు యెస్టేటులో అనుభవిస్తున్న రైతులు ధ్వంసము గావించినారుకదా?

పి వి యస్ మీ నేరారోపణను నేనంగీకరించను రైతులకు మా ఎస్టేటులో కొన్ని హక్కులు కలవు. పొలాన్ని యెండుకట్టె, పెద్దివిప్పి దాపుకు కావలసిన వంటచెరకు, వ్యవసాయానికి కావలసిన మడకలు వగైరాలు, పచ్చి ఆకు యెరువు తెచ్చుకొనే హక్కులున్నవి. కొన్నిచోట్ల యీ హక్కులకుగూడ భంగము కలిగింపబడినను, కలిగింపబడియుండవచ్చునుగాని, ఆ హక్కులను అతిక్రమించి రైతులే అడవులను ధ్వంసము చేసినారని సత్యమెరిగవనే నంగీకరింపజాలను.

వండాదారు:- మరి అడవుల విధ్వస్తస్థితిలో నుండుటకు కారణం?

పి. వి. యస్:- గవర్నమెంటు ప్రాంతాలలోవలె యెప్పటికప్పుడు క్రొత్తగా చెట్లను పెట్టి పోషించే పద్ధతి లేనందువలన

మీర్జాపురం:- జమీందారు స్వంతముగా వ్యవసాయముచేసే భూములలో అతనికి అక్రమపు హక్కులుండడం సబబేకదా?

పి వి యస్:- రైతు నోరుగొట్టి సంపాదించకుండావుంటే సరేకానీ, జమీందార్లు తాము స్వంతంగా వ్యవసాయజీవనం చేయాలనే పద్ధతిలో క్రొత్తభూములను సాగుకుతెచ్చేయెడలనూ, యితరులకు భుక్తమైన హక్కులకు భంగం లేనంతవరకూ సబబే.

మంత్రి వెంకటాత్రిపుగారు:- కొన్నిచోట్ల వ్యవసాయకవర్గానికి చెందనివారూ, లాయర్లూ వందలకొలది యెకరాల లంకభూముల నాక్రమించినారే? వారిమాట యేమందురు?

పి వి యస్:- వ్యవసాయానికి ఒకవర్గమని నిర్ణయం అవసరంలేదు, లాయర్లూ, డాక్టర్లూ, తదితరులు వారూ, యావత్తుమందీ వ్యవసాయకులు కావలెనని, ప్రతివారూ యేదో వుత్పత్తికి ఆధారభూతులు కావలెనని. వుత్పత్తి సాధనకు ముఖ్యావసరమగు ధనబలము యింకా యెక్కువగా వ్యవసాయానికి కావలెననీ నేను తలంతును అట్లగుట యెవరైనను రైతుజీవనమవలంబించి వ్యవసాయము చేయవలెనంటే వారిని స్థిరపెట్టుటకే నేనిష్టపడను. ఈ దేశంలో వేలకొలది యెకరాలపొలము రైతుపుష్టిలేక బీడువారియున్నది. పెట్టుబడిసౌకర్యము, పట్టుదల, ఉత్సాహము, సాధనసంపత్తి కలిగినవారు అట్టిభూములను పచ్చగా చేస్తామంటే అంతకంటే కోరదగినదేదీ నాకు కనబడదు. అందులో మేధాబలము, విద్యాసంపత్తి కలుగురిలో ఉరగ నేర్పనెర్పు, కలిగిన నాగరికులు వ్యవసాయకులు కాగలిగితే మనము వారి నట్టుకొనుటకు సదా స్వాగతమిస్తాం. ఉత్పత్తే నాప్రధాన లక్ష్యం. మిగత సంపతులు తర్వాతవి

వెంకటేశ్వర్లు:- జమీందార్లకు పరిహార మివ్వవలెనా?

పి. వి. యస్:- పట్టరీత్యా పరిహార[ము]... కు పీడలేదు. ఇదిగాక మన దేశమ[ం]... విజాన్ని స్టేటుపాలసీగా అంగీకరి[ం]... దార్లుగూడ మన భారతీయులే. పూర్వ[ం]... సగింపరాదు వుండవచ్చు. అయితే... రము తీసికొనవచ్చేటప్పుడు ఏదిన్ని... పవర్‌పాలిటిక్సులోకాక మహాత్మావ[మ]... కొట్లా విడవకుండా చెప్పుడిగా మన... పాదించుకొ నాకనమ్మకం. దేశాభివృ[ద్ధి]...

మంత్రి భక్తవత్సలం:- జమీందా[రీ]... చెరువుల కాలువలు వగైరా ప్రతిపాద... వంటలు మంచిస్థితిలో నున్నవా?

పి. వి. యస్:- లేవు.

భ:- వాటికభివృద్ధి చేయవలసి... గలదా?

పి. వి. యస్:- అత్యంతము.

భ:- అయితే అందుకు కావల[సిన]... సేకూర్చుటకు జమీన్‌రైతులపై పెట... వేయుట కంగీకరింతురా?

పి వి. యస్:- అది న్యాయముకా[దు]... సాముదాయమునుండియే అట్టిపనుల... అవసరమువస్తె జమీన్‌రైతులు, రైత్వారీ... అను భేదములేకుండా, అన్నివర్గాలు... యీ భారమును పంచుకోవడమే యుక్త... జమీన్‌రైతులగుటకు, యితరులు కా... మేముగాని, వారుగాని బాధ్యులుగారు... కారణాలవల్ల వివిధ వ్యవస్థలేర్పడ్డవి... కొలుకు సంస్కారము చేయుచుంటిరి. అ... రిదికి పలయు వ్యవయమును రాష్ట్రవాసుల... పంచుకొనుటే న్యాయసమ్మతము, ధర్మము...

భ:-బెటరుమెంటు టాక్సు వేయని కా... ప్రభుత్వమువారు మున్నకుండిన త్వరి[త]... ముందునా?

పి. వి యస్:- మిమ్ములను నాగురి[ం]... నేను అట్టి ఆవాంతరము మీవల్లకలుగునని... పను. అట్లాగకున్నచో ప్రభుత్వమువారు త... ధర్మమును నెరవేర్చలేదని చింతింతుము,

దేశ్ముఖ్ సుబ్బరాయుడుగారు:- మీరు ఓపి[క]... కాలంకషముగ సమస్యలను చర్చించినందు[కు]... మా అభినందనములు. మీరింక వెంపు తీసి[కొ]... వచ్చును.

కుష్టు ★ బొల్లి

వగయిరా మేహసంబ్రులు, సెగ, సవాయి, వ్యాధులకు గ్యారంటీ చికిత్స. వెంటనే క్యాటలాగుకు వ్రాయుడు.


వి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు. వి. రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు). గోపాలపురం తూర్పుగోదావరిజిల్లా. (వయా) తణుకు.

బిటా కేఫిన్

తలనొప్పి బిళ్లలు

అన్ని నొప్పులను, జ్వరములను కుదుర్చును.

తలనొప్పి, పంటినొప్పి, కాళ్లనొప్పి, నీరసము, కీళ్లనొప్పులు, మలేరియా, ఫ్లూ జలుబు మొదలగువాటికి గ్యారంటీగా పనిచేయును. ప్రతి చిన్న కొట్లలో దొరుకును.



పొట్లం 3 బిళ్లలు | అణా

బిటాలాక్స్


(విరోచనపు బిళ్లలు)

సుఖవిరేచనౌషధము.

[illegible]

పొట్లం 2 బిళ్లలు 1 అణా

అన్నిచోట్ల దొరుకును.



స్టాకిస్టులు:— దాదా అండ్ కంపెనీ., పి. టి. మద్రాసు

తయారుచేయువారు

BOMBAY TABLET MANUFACTURING CO.,

POST BOX NO. [illegible]

...ముఖ్యము.

చందాదారులు ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే టప్పుడు తమ చందావంబరును తెలుపాలి. లేకుంటే జవాబులు ఆలస్యం అవుతుంది. —మేనేజరు.

జమీన్ రైతు

సర్వజిత్ ఫాల్గుణ శుద్ధ విదియ
12—3—1948 :: శుక్రవారం

జమీందారీలలో - శిస్తువసూలు

★

...కాలంలో ఈఫసలీ శిస్తు వసూలును గూర్చి ...రులు ప్రభుత్వంవద్దకు రాయబారం ...ట్లున్నూ ఆసందర్భంలో జమీందార్లను ...త్వంవారును సంప్రతించి ఒక నిర్ధార ...వచ్చినట్లున్నూ 8 తేది ప్రభుత్వప్రచురణ ...వల్ల తెలియగలదు. ఆ ప్రచురణ వివరం ...స్థానాంతరమున ముద్రింపబడినది.

...ప్రచురణలోని విషయము చాలఅసంతృప్తి ...కరంగా వున్నది.

...విహారాంశం — ఈ ఫసలీ రొఖశిస్తు ముప్పాతికభాగం కట్టమని, శిస్తుతగ్గినవల విల్లుప్రకా... హెచ్చుతక్కువల దర్శిల్లాఫసలీల్లో ...బాటుచేసుకోదలుసని, ధాన్యపుకోరుశిస్తుల విషయంలో కొంతతగ్గింపుచేయదలుసని, ఈ ఫసలీకి పంటలుఎండిపోయినచోట్ల అట్టిధాన్యపు శిస్తులు చెల్లింపనక్కరలేదని, పాతబకాయిలన్నీ రైత్వారీరేట్లకు తగ్గించి వాటన్నిటిని ప్రభుత్వమే వసూలుచేసి జమీందార్లకు ఇవ్వునని—

ఈ విషయాన్ని గూర్చి జమీందార్లు - ప్రభుత్వం మాట్లాడినప్పుడు రైతుప్రతినిధులతో గూడా సంప్రతించివుండవలసినది. అట్లు చేయనందున యీతీర్పు ఎక్స్‌పార్టీడిక్రీవలె నున్నది. ఇందు జమీందారులు వాదులు. రైతులు ప్రతివాదులు. ప్రభుత్వం మధ్యవర్తిదారు—కావున ప్రతివాదులవిచారించకుండానే వాదుల వాదంమీదనే ఎక్స్‌పార్టీడిక్రీయివ్వడం సబబుగాదు. అందువల్ల ఈ ఏర్పాటులో చాలా అసంగతాలు ఏర్పడ్డవి.

ఈ ఫసలీ రొఖశిస్తు వసూలువిషయంలో రైతు తప్పు ఏమాత్రంలేదు. కొన్నిచోట్ల పంటలు ఎండిపోయినందున శిస్తులుచెల్లింపలేకపోయినారు. కొన్నిచోట్ల అడిగేదిక్కులేక. వసూలు చేసే ఏర్పాటులేక, జమీందారీశాసనాల్లో తగిన అవకాశంలేక, ఆసున్న కాలానికి శాసనాలు రాక, తారుమారైపవేగాని అన్యంగాదు. పోనీ ఆవిషయంలో ముప్పాతికశిస్తుకట్టమని, తరువాతి ఫసలీల్లో సర్దుకొనేట్లు ఏర్పాటుచేశారు. ఆచారవిధంగా బాగానేవున్నది.

ధాన్యపుశిస్తువిషయంలో టెక్నికల్‌గా ఆ ప్రచురణలోని మాటలవల్ల యిబ్బంది ఏర్పడుతున్నది. ఆ మసూదా శోధించిచూస్తే కేవలం పండిసపంటలో భాగ దామాషాహి శిస్తువిర్పాటుండే ప్రదేశాలకుమాత్రమే అన్వయించేట్లు అర్థమౌతున్నది. వెంకటగిరి — కాళహస్తి మున్నగు కొన్నిఎస్టేట్లలో ఎకరం 1-టికి యింతధాన్యము అని నిర్ణీత ఏర్పాటున్నది. కార్వేటినగరం, మరికొన్ని ఎస్టేట్లలో నిర్ణీత ధాన్యపుశిస్తునే అయాసంవత్సర కాటక్రియ ధరనుబట్టి రొఖంగాతీసుకునే ఏర్పాటున్నది. అందువల్ల పైప్రచురణలోని ఏర్పాటు యీరెండువిధాలైన ధాన్యపుశిస్తులకుగూడా అన్వయించేట్లు ఏర్పాట్లుచేయవలసి వుంటుంది. అలాచేయనిఎడల నాలాయిబ్బంది ఏర్పడు

తుంది. ఆఏర్పాటులన్నిధాన్యపుశిస్తుప్రదేశాలకు జరిగివుంటినా ప్రాంతపరిధినిబట్టి ఈ అపోహలకు కారణమౌతున్నది. ఈ విషయాన్ని గూర్చి చిత్తూరు — గూడూరుకిసాన్ శాసనసభ్యుల ప్రతినిధులు 10 తేదీన రివిన్యూ మంత్రికి ఒకవిజ్ఞప్తిగూడ యిచ్చియున్నారు.

బకాయీలు - ఆ ప్రచురణలో బకాయిదాకీలను గూర్చి రైతులకు చిరాశాజనకమైన ఉపద్రవం ఏర్పడినది. జమీందారీరద్దుబిల్లులో 21 క్లాజు రెండవవివరణలో పాతబకాయిలు గత రెండు సంవత్సరాలవి చెల్లిస్తే తక్కినబకాయిలన్నీ రద్దయిపోవునవిన్నీ, కట్టిన రెండుసంవత్సరములశిస్తు ప్రభుత్వానికి చెందుతుందనిన్నీ వున్నది. ఈ ప్రచురణలో దీనికి భిన్నంగా పాతబకాయిలన్నీ రైత్వారీరేట్ల పరిమాణానికి తగ్గించి ఆ ప్రకారం యేర్పడే మొత్తం ప్రభుత్వమే వసూలుచేసి జమీందార్లకు యిస్తుందనివున్నది. ఇది ఘోరాతి ఘోరం.

ఈ బిల్లు బకాయిలు గత 12 యేండ్లనుంచి పేరుకొనివున్నవి. వర్షాభావేక, జలాశయాలు శిథిలమై, పంటలనష్టమైనప్పుడు శిస్తులు మినహాయింపక, చెల్లించినశిస్తులకే ముఖ్య దాఖలేర్పరచి, 1-కి 10 యింతలు కోర్టుఖర్చులు నెత్తినవేసి, ధాన్యపుశిస్తు గ్రామాల్లోదావావేసేటప్పుడు కాలక్రియ ధరలకంటే యిబ్బడిముబ్బడిగా ధరలువేసి రైతులవాదానికి అవకాశంలేకుండాఎక్స్‌పార్టీడిక్రీలుపొంది.ఇట్లాఅనేకవిధాల చెల్లించలేక నిల్వలోవున్నవే ఈబకాయిలు. ఇట్టిబకాయిలను నిర్దాక్షిణ్యంగా రైతును దులపగొట్టి ప్రభుత్వమే వసూలు చేసియివ్వడంకంటే ఘోరాతిఘోర విషయం మరొకటివుండబోదు. నిన్న రెండుఫసలీల బకాయిలుచెల్లిస్తే తక్కిన బకాయిలన్నీరద్దవుతవని ప్రకటించి,ఈనాడు దానికివ్యతిరేకంగా ఈవిధంగా రైతును ద్రోహంజేయడం దుస్సహమైనది. సెలక్టుకమిటీ ఎదుట అడ్వకేట్ జనరల్ సాక్ష్యంలో బకాయిలకుగూడా పరిహారం యివ్వవలసి వుంటుందిఅనేదే ఈ ఘోరమార్పుకుకారణమైవుంటుందేమోకాని వెనుకటి ఋణపరిష్కార చట్టములో ఏపరిహారం లేకుండా బకాయీలు రద్దుపరచినప్పుడు ఈదినం బకాయిలకు పరిహార మివ్వవలెనన తము హాస్యాస్పదం. ఏవిధంగాగాని బకాయిలు మాత్రం తోసివేసితీరవలసినదే. ఈ చట్టములో అవకాశంలేకపోతే ఋణపరిష్కార సవరణచట్టముమూలంగానైనా బకాయిలను రద్దుచేసితీరవలసిందేగాని వీటినివసూలుచేయటానికి ఏమాత్రం వీలులేదు. ఈవిషయాన్ని గూర్చి జమీన్‌రైతుల పూర్తిఆందోళన సాగించవలసివుంటుంది.

ఈఫసలీకి పంటలు ఎండిపోయిన ప్రదేశాల్లో కోరుభూములకు (Waram rent) శిస్తులివ్వనవసరంలేదు అని ప్రకటనలోవున్నది. అదిగూడా ధాన్యపుశిస్తుల గ్రామాలన్నిటికి అన్వయించేట్లు ఏర్పాటుగావలెను.

రివిన్యూమంత్రిగారు పై విషయములన్నియు గమనించి ప్రజాభిప్రాయాన్ననుసరించి పై కోరిన వాంఛలన్నియు తప్పక నెరవేర్చి ప్రజాదరణ పొందగలరని విశ్వసిస్తున్నాము.

కస్తూరీదేవి విద్యాలయంలో

శివరాత్రినాడు సాయంత్రం 3 మంటలకు శ్రీ కస్తూరీదేవి విద్యాలయంలో మాతాకస్తూర్బా స్మారకసభ జరిగింది. మహాత్మాజీ విద్యాలయమువల్ల ఉపన్యాసములుగాని, యితర ఆర్భాటములుగాని లేకుండా కేవలం విద్యార్థినులు ఉపాధ్యాయినులతో యుండా వందనము, భజనకీర్తనలతో ప్రశాంతంగా కార్యక్రమం జరుపబడింది.

⁘ మదరాసు రాజకీయాలు ⁘

మళ్లీ మదరాసు శాసనసభా రాజకీయాల్లో తుఫాను రేగింది. యెగసిరోజాలేనా, యేవ్యక్తిని కదిలించినా లీడరు ఎన్నికనోటే.

ప్రతి సంవత్సరం లీడరు ఎన్నిక అనేది పార్లమెంటరీ కార్యవిధానానికి గొడ్డలిపెట్టు వంటిది. యే రాజకీయ నాయకుడూ తృప్తికరంగా పనిచేయలేడు. అదమం 3 సం॥ల కొకమారైనా యీలీడరుఎన్నిక వుంటే బాగుంటుందేమో!

ఆంధ్ర ప్రధానపాత్రి కాళేశ్వరరావు. వల్లం రాజాగారలంటి. కొండ వెంకటరెడ్డిగారికిగూడ భాగముందిలేండి. ముగ్గురికి అధికారపదవులం వాంఛ అసంతృప్తి ఒకప్రక్క, ఐనా, కాళేశ్వరరావుగారికిమాత్రం బెజవాడ పాలిటిక్సులో మొన్న బాపూజీ అస్థినిమజ్జన దినమునాడు కళా వెంకటరావుగారు తనకు వ్యతిరేకంగా సంచరించారనే గుర్తు మరొకప్రక్కనున్నూ దహింపజేసి యీకక్షకి దోహదమిచ్చి వుంటవి.

అసలు ప్రకాశంపంతులు పక్షంవారు యెక్కడ నివ్వురుగప్పిన దాన్ని సాధి వగల్చడానికి అలవాటుపడ్డారు. లీడరుఎన్నిక అనే పెద్ద నివ్వుకణిక దొరికినప్పుడు యిక దాన్ని వదలుతారా? ఈయవకాశాన్ని బాగా వినియోగిస్తున్నారు.

ప్రధాని యెక్కువ సీక్రెస్ట్‌హెస్ట్ కాకపోయినా, నీతియోగ్యుడు న్యాయము-ధర్మము-సత్యసంధత అతని స్వత్వములు. తనపక్షంవాడు అక్రమంజేసినా ఒప్పుకోడు. ఏమంత్రికి, ఏమంత్రికి చనువీయడు. యీజాగావుండినవరిపాలనను గట్టిపాకానికితెచ్చాడు. ఒకఅర్థరుపేరడంటే ఇకపాలానికివచ్చినాదివ్వడు. ఏ మంత్రి యేం తుంటకోజం జేస్తాడోనని భయం. కావున అందరి మంత్రులచేతులు గట్టిగా పట్టుకుంటాడు ఏ శాసనసభ్యుడికి గుండెల్లె వుయిదిగో యీపనిచేయమని అడగడానికి. పార్టీ ప్రభుత్వాల్లో తమ తమ పార్టీలను బలపరచుకోవడానికి యెంతచండాలమైనా చేయనితప్పదు కాని యీరెడ్డియార్ దగ్గర అవన్నీ పుడకవు. అవి ఒక్కొక్కప్పుడు బాధాకరములైనప్పటికిని న్యాయవర్తనకు, యిజామార్గానికి అత్యవసరము.

పైకారణంతో ప్రధానిమీద మంత్రులకు, శాసనసభ్యులకు కావలసినంత అసంతృప్తి యేర్పడ్డది. కాని మంత్రులలోని అసంతృప్తిమాత్రం దీనిపోదామనే కుట్రపాకంతోగాక, ఒకకుటుంబంలో పెత్తనం చేసే పెద్దవాడిపట్ల చిన్నవారికిఒక్కొక్కప్పుడుగలిగే అసంతృప్తిలాంటిదే. కావున మంత్రివర్గంలో రెడ్డియార్ మార్పుకుమాత్రం యేమంత్రికి యిష్టంలేదు.

ఇదివరకు అనుకున్నట్లు సుబ్బరాయన్ లీడరు పదవికి పోటీచేస్తాడేమోననే అపోహ తొలగిపోయింది. అతను పోటీచేయకపోవడమేగాక పూర్తిగా బలపరుస్తాడనిగూడ అనుకుంటున్నారు.

పోతే యిక లీడరు యెన్నికకు యీనాటికున్న వదిక్కుబట్టి రెడ్డియార్‌తో ప్రకాశంపంతులొక్కడే పోటీచేస్తాడని అనుకుంటున్నారు. అందుకోసం ముఠాలు ముఠాలుగా గుసగుసలాడుతున్నారు. ఆంధ్రులందర్నీ యేకంచేయాలని ఒక కృషి. కళా వెంకటరావుగార్నిమాత్రం నెట్టివేసి తక్కిన బృందాన్నంతా కంపాలని ఒకప్రయత్నం. ప్రస్తుత మంత్రివర్గ పక్షాన్నే బహిష్కరించాలని ఒక కథ యిదివన్నీ నడిచేస్తున్నవి.

కాని ప్రకాశంపంతులు ఈ లీడరుపదవికి పోటీచేయకుండా ఆంధ్రపక్షంఅన్నిటిని ఏకంజేసి, కేవలఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ఒకటే నాయకుడు, ఒకటేమాట, ఒకేకృషి. అనే ఆదర్శాన్నిగూర్చి పాటుబడి, తాను పదవినికాంక్షించకుండా బైటవుండి మంచి తెల్లగుర్రాన్నిగట్టి రథంనడిపితే చివరదశలో పంతులు అన్నివిధాలా పూజింపబడతాడనా నిజనీయుర్ ఒపినియన్. అట్లాగాకుండా అధికారవ్యామోహానికి పోనిగ్గానికిక కటిల, త్యాగంతఅంటే-త్యాగంతలు-యీలాటివెన్నో.

అదవా పోటీజరిగితే గెలుపు ఎట్లావుంటుందని ప్రశ్న?—

ఇప్పుడెన్ని మాట్లాడినా చివరకు కమిటీలో యెక్కువవదీలికలు రాబోవు. ముందరికంటే తక్కువమందే పంతులగ్రూపును వహోర్డుచేస్తారట. ఇక ఆంధ్రులలో నేటి మంత్రులగాన్ని బలపరచేవర్గం వెనకటికంటే యెక్కువే వుండేట్లున్నది. కావున రెడ్డియార్ నాయకత్వమే వుంటుందని నేటి గ్రహగతినిబట్టి స్థూలంగా చెప్పవచ్చు.

కాగా చివరకు ఆంధ్రులలో మన కాళేశ్వరరావు, వల్లంరాజాగారే మిగిలిపోతారేమో! కాని జమీందారీ రద్దుబిల్లు చివరదశగుంటలోవున్నది. ఇప్పుడు మంత్రివర్గం తారుమారైందంటే, ఈబిల్లు అగాధంలో పడిపోతుంది. రైతులు చాలా దురవస్థపాలైపోతారు. దీనికి కారకులు శాశ్వత అపకీర్తిపాలౌతారు. కావున దయయుంచి జమీన్‌రైతులకేమార్పుమైనా ప్రధానిలో మార్పులేకుండడమే మంచిది.

ప్రకాశంపంతులొక్కమాత్రం జమీందారీబిల్లుసాగరాలని కొందరనుకుంటున్నారు, కాని ఆలస్యమౌతుంది. తిరుగా 1802 రేటుకుపోతారు చాలాకాలంపడుతుంది. ఎకేమాత్రం జమీందార్లకు కంషులేషన్ తగ్గిపోతుంది. రైతులకు మరికొన్ని సదుపాయాలు యేర్పడవచ్చు. కాని ఇనాములుమాత్రం యీ బిల్లులోనుండి యెగిరిపోతవి. 1936 సవరణచట్టం ప్రకారం ఇనాంరైతులకుఏర్పడిన జిరాయితీహక్కులుపోతవి. దీనితో కాంగ్రెస్ అప్రతిష్టపాలైపోతుంది అదే మాభయం.

లీడరు యెన్నిక విషయంలో అందుబింబిస్థాయం 14 తేది విశాలపట్నంలో బహుశా తేలిపోతుంది.

ఇది యీవారంకథ. వచ్చేవారం ఎట్లావుంటుందో ముందు చర్చిద్దాం.

—మా రాజకీయ విలేఖరి.

జమీందారీలలో శిస్తువసూలునుగూర్చి

ఈఫసలీ శిస్తులు ముప్పాతికభాగం కట్టవలెను. ధాన్యపు గ్రామాలకు కొంత సదుపాయం, బకాయీలు రైత్వారీరేట్లకు తగ్గించి ప్రభుత్వమే వసూలుచేసి జమీందార్లకిచ్చును.

8 తేది ప్రభుత్వ ప్రచురణ యీక్రింది విధంగా వున్నది: —

జమీందారీ రద్దు శాసనంలో క్లాజు 21 (2) యొక్క పాఠంలో ప్రకారం ఏదైతైనా నిర్ణీతమైన తేదీకి ముందుగాని వెనుకగాని ఆతేదీకిముందు రెండు పూర్తి ఫసలీలకు శిస్తుబకాయీలు చెల్లించితే పెనకటి బకాయీలన్నీ రద్దయినట్లు భావింపబడును. అని వున్నది.

47 సం॥రం శిస్తు తగ్గవలదట్టం ఎస్టేట్లలోని శిస్తులను చుట్టుప్రక్కల రైత్వారీ రేట్లకు తగ్గించును.

ఈ శాసనాలను ఆధారంగాచేసుకొని కొందరు జమీందారీరైతులు శిస్తులు చెల్లించడం మానివేసినట్లు ప్రభుత్వానికి తెలిసినందున ప్రభుత్వం ఆ నిబంధనను సవరణచేయుటకు నిశ్చయించినది.

ఈ సవరణప్రకారం జమీందార్లకు వచ్చే సమ్మతంగా వసూలుకావలసిన శిస్తు బకాయీలన్నియు రైత్వారీరేట్లకు తగ్గింపుచేసి ప్రభుత్వమే వసూలుచేయును. వసూలైన సర్చులు మినహా మిగతంతా ప్రభుత్వం జమీందార్లకిచ్చివేయును.

ఈ సందర్భంలో భూస్వాములు చేయాలిసిన విలేమిటో ప్రభుత్వంవారు జమీందార్లతో సర్చించి ఈక్రింది తీర్మానాలకు వచ్చినారు.

షరత్తులు

(i) ఫసలీ 1357 శిస్తులు వసూలుకాని ఎస్టేట్లలో రైతులు రూపాయకి 0-12-0 ల వంతున మాత్రమే 1357 ఫసలీలో చెల్లించవచ్చునని ప్రకటించవాటి హెచ్చుతగ్గులను తరువాత సంవత్సరాల్లో సరిచూచ్చవచ్చును.

(ii) ఆ ధాన్యశిస్తు

చెరువాధార భూముల్లో చెరిసగం కోరువున్న చోట 8వ వంతు ధాన్యం, పండినపంటలో 3వ వంతు కోరువున్నచోట పంటలో 4వ భాగమును చెల్లింపవలయును.

b సిస్తు ఎత్తి పాలించుకొన్నచోట్ల ఇంకా అధ

కాకవ 7 పేజీలో—

జమీందారీలలో-

(8 పేజీ తరువాయి)

విష త్పకి చేయవలసినవ్రదేశంలో ⅓ కోరుచున్న రోట 4వ భాగంకోరుచున్నా, మూరోవంతుకోరుచున్న రోట 6వ భాగం చెల్లింపవలయును.

1367 ఫసలీ ఫలింపు మొదటి రెండు వంటంలు యిది అమలు జరుగును.

ధాన్యపు శిస్తునుగురించి పైన కనువరించ వరుసాయాలు ఈక్రింది షరత్తులకు లోబడి అమలు జరుగవలెను.

1 రైతులకు తాము చెల్లించిన ధాన్యపుశిస్తు మొత్తము అందులో భాగము చూపుగా ఒక రశీదు యివ్వవలెను.

2. చెల్లించబడిన (కోరు) ధాన్యపుశిస్తు 1367 ఫసలీకిముందు బకాయీలకు జమ కట్టుకొనకూడదు.

1357 ఫసలీకి రైతు జమకట్టిన కోరు ధాన్యపు శిస్తు 1947 సంవత్సరపు మదరాసు ఎస్టేటుల్యాండు అక్టు (శిస్తు తగ్గింపు) క్రింద ఏర్పడేమొత్తముకన్న ఎక్కువగా ఏర్పడిన, అట్లు ఎక్కువగా తేలినమొత్తమును రాబోవు ఫసలీలకు కట్టవలసిన శిస్తులకు జమ కట్టుకోండుడు. తక్కువగా ఏర్పడినయెడల తక్కువమొత్తము రైతులవద్దనుండి వసూలు చేయవలసియుండును.

పంటలు యెండిపోయినయెడల ధాన్యపు శిస్తు చెల్లింపవలసిన అవసరములేదు.

జమీందారు యేసందర్భములోను, సర్కారుకు చెల్లింపవలసిన కెన్నులుతప్ప యితర ఏలాటి కెన్నున్ను వసూలుచేయకూడదు.

శిస్తుతగ్గింపు అక్టు ననుసరించి తగ్గింపబడిన శిస్తులు గవర్నమెంటువారి వలన ఏర్పడునంతవరకు ప్రభుత్వ దలచినవియు. అంతవరకు ప్రస్తుతము అమలులో వుండు. రేట్లుప్రకారం రైతులు ధాన్యాలు వియు, రైతులకు సర్కారువారు తెలుపుచున్నారు ప్రస్తుతము చాలా ఎస్టేట్లలోవుండు సందర్భములను బట్టి పైసంబంధనలు తృప్తికరముగా వున్నవని యు, ఉభయపార్టీలకు అంగీకారముగావున్నవనియు, గవర్నమెంటువారు అభిప్రాయపడుచున్నారు గనుక యీనిబంధనల ప్రకారం 1357 ఫసలీశిస్తులు తప్పనిసరిగా చెల్లించవలెనని, యివి కొన్ని ఎస్టేట్లలో జమీందారుకు రైతులకున్న తగాదాలు సమయున వియు ప్రభుత్వమువారు నమ్ముచున్నారు.

8-3-48 పై ప్రభుత్వ ప్రచురణమందు ఈక్రింది విజ్ఞప్తిని రివెన్యూ మంత్రిగారికి 10 తేదీ యీక్రింద సంతకం చేసినవారు సమర్పించిరి.

ప్రభుత్వము 8-3-48 తేదీ ప్రచురించిన నెలరు ప్రకటనలో ప్రభుత్వానికి, జమీందార్లకు 1357 ఫసలీ శిస్తు వసూలు విషయంలో జరిగిన అగ్రిమెంటు లోని ధాన్యపు శిస్తువిషయం కార్వేటినగరం ఎస్టేటు, కాళహస్తి, వెంకటగిరి ఎస్టేట్లలో కొంతవరకున్నూ కోరుపద్ధతి గ్రామాలకుతప్ప (పండినపంటలో కోరు మేరిపాలువహిగాని, మరొక భాగదామాషాహిగాని భూములకు దప్ప) నిర్ణీతధాన్యపు శిస్తుగల గ్రామాలకు అన్వయించదు. పై ప్రదేశాలలో పండినపంటలో దామాషాహిగాక యీ 15 యింత ధాన్యము అనిబిల్‌మక్తారేట్లుగల ప్రదేశాలున్నవి. చాలాకేసు లలో ధాన్యపురూపముగాను, ఎక్కువకేసులలో మార్కెట్టుధరనుబట్టి ననుసరించి ధాన్యపుశిస్తు రొక్కరూపకముగా మార్చిన్ని వసూలు చేయబడుచున్నవి. రొక్కరేట్లకు ఏర్పరచిన నిర్ణయాలే, యీనిబిల్‌మక్తా ధాన్యపు భూములకుగూడ ఏర్పరచిన యెడల చాలా యిబ్బందులు ఏర్పడును.

కావున రొక్క శిస్తులకు, కోరుధాన్యపు శిస్తులకు, ఏర్పాటుచేసిన నరుపాయాల ననుసరించి యీనిబిల్ మక్తా ధాన్యపుశిస్తులకుగూడా యీఅగ్రిమెంటులో అవకాశము కల్పించి యీరైతులకుగూడా తగు న్యాయము కలగింతురని నమ్ముచున్నాము

చెన్నపట్నం 10-3-48

కె. వరదాచారి. యం. యల్. ఎ.
బి. కె. టి. యన్. ఆర్.
తాతాచారి. యం. యల్. ఎ
బద్వేలు వెంకటనారాయణరెడ్డి.
యం. యల్. ఎ.
నెల్లూరు వెంకట్రామానాయుడు.
జమీన్‌రైతు-సంపాదకుడు.

నెల్లూరు నడుస్తున్నట్లు

— విమర్శకుడు —

3 హత్యలు

28 తేదీ ముదుమూరువద్ద చింతచెట్టుకు వురివేసు కున్న ఒక శవంకనిపించింది. ఆత్మహత్య అన్నారు వంచాయతీయు. పాకాం, బీదుకాయందారు వత్య రామమూర్తియట. యితనిపేరు, ఇంతదూరంవచ్చి. కేవలం వాలకాలాడే ఒకయుగ్రామంలో ఆత్మహత్య చేసుకోవలసిన కారణమేమిటి? మిస్టరీ పార్టీ దీనివెనుక యేదో పెద్దగాధవుంటుంది.

• • •

నెల్లూరు వకీలు మొ. వ. రి. లక్ష్మీనర్సయ్యగారి గుమాస్తా భాగవతుల సత్యనారాయణగారి శవం 28 తేదీ నెల్లూరుకు 3 మైళ్లలోవుండే బుజాబుజా రావిలో తేలివుంది. ఇదిగూడా ఆత్మహత్యక్రిందనే జమకట్టారు.

• • •

సర్వేపల్లిలో 11 తేదీ శ్రీ గొల్లపిల్లకాయలతగవు

జమీందారీ రద్దు బిల్లు.

సెలక్టుకమిటీ విచారణ

6 తేదీ జమీందార్లతరఫున వేదాంతాచారిగారు విచారింపబడ్డారనీ క్రాసువరీక 10 తేదీ జరిగిందనీ తెలుస్తున్నది.

7 తేదీ ఆదివారం.

8 తేదీ అడ్వొకేటు జనరల్ విచారింపబడ్డారు. నరైన పరిహారం యివ్వాలనీ. ఇనాములకు యివ్వ మన్న వరుమానంమీద పరిహారమివ్వాలనీ. బకాయీలకుగూడా తగ్గించిన రేటుప్రకారం పరిహారం యివ్వాలనీ. గనులు. చేపలు. వగయిరాలమీదగూడ పరిహార మివ్వాలనీ. కోర్టులకు అధికారంలేదని మున్నగు విషయములగూర్చి చెప్పినారట.

9 తేదీ మహాశివరాత్రి శెలవు.

10 తేదీ వేదాంతాచారిగారి క్రాసువరీక జరిగి 19 తేదికి వాయిదావేశారు. ఆదినం జమీందార్ల పక్షాన సూర్యారావుగారు విచారింపబడతారట.

తర్వాత 22 తేదీ సమావేశమై ఆది మొదలు పూర్తి అయ్యేదాకా వరుసగా కథ నడుపుతారట.

• • •

మొత్తంమీద రైతులపక్షాన 8 గంటలసేపు ఒక వ్యక్తిని విచారించేటప్పటికే చేర్‌మెన్ సుబ్బరాయన్‌గారు గుస్సైరైతేరారు జమీందార్ల పక్షాన 5, 6 దినాలు అవకాశమివ్వబడినది. సెలెక్టుకమిటీ చేర్‌మెన్ జమీందార్ సుబ్బరాయన్ వున్నదానికి యిదే లాభం. కాశేశ్వరరావుగారూ! దీనికంతటికీ తమ అనాలోచిత కార్యమేగదా కారణము. వ్యక్తిద్వేషం ఉంటే ప్రజాకార్యాలపట్ల చెరుపుచేయవచ్చునా?

—మా విలేఖరి.

వెంకటగిరియెస్టేట్ శిస్తుతగ్గుదల ఆఫీసర్లకృషి

శిస్తు తగ్గుదల ఉద్యోగులు వెంకటగిరితాలూకా యీక్రింది కేంద్రాలలో మకాములువేసి చట్టప్రకారం గ్రామాల శిస్తు తగ్గింపు విషయమై విచారణ చేయుదురుగాన రైతులు హాజరై తమ విన్నపము లను తెలుపుకోవలెను.

స్పెషల్ అసిస్టాంటు

మార్చి 15 నుండి 18 జయంపు
19 నుండి 21 బాలాయపల్లె
22 ఉదయం—నెల్లూరుపల్లె
23 సా॥ చిడిగల్లు
24 నుండి 29 వెంకటగిరి
30 ఉదయం—నెల్లూరు

స్పెషల్ డిప్యూటీతహశీల్‌దార్

మార్చి 22 నుండి 25 పెంబులూరు
26 నుండి 28 వెంకటగిరి
ఏప్రెలు ప్రోగ్రాం తర్వాత ప్రకటించబడును.

పెద్దకాయలదాకావచ్చి కొల్లాటలో మీసాల వెంకయ్య తలపగిలి మెదడు నోటిగుండా బైలుకువచ్చింది. ఆసుపత్రికి తెస్తుండగా దారిలో ప్రాణంపోయింది. కుంచి వెంకయ్య దుష్టకర్మ యింతపని చేసి పరారీ అయిందని వార్త

సారాగుడు కేసులు

9 తేదీ కోవూరులో ఎక్సైజు లోకసింగ్ అన్నదమ్ములయిండ్లలో దొంగసారాయి వుందుకొనియమ్ము తున్నారని నెల్లూరు ప్రొహిబిషన్ డిప్యూటీకి ప్రొహిబిషన్ పిల్చిందని, రిజర్వు పోలీసులతో కోవూరు లోకసింగు అన్నదమ్ములయిండ్ల వన్నింటి ఏకదమ్ సోదాచేయగా 32 డ్రాములసీసాలు, 1 పిస్కి సీసా, 4 గ్యా. కాపుడుసారాయి, 2 గ్యా. రుజాలం సారాయివుండగాపట్టుకున్నారట. ఈ సందర్భంలో క్రిందివారిని అరెస్టుచేసినారు.

1. లాలాజీసింగ్, 2. నారాయణసింగ్, 3. లోకు రాంసింగ్, 4. కిషన్‌సింగ్, 5. గంగారాంసింగ్.

కొత్తపాళెం కాల్పులు

కాల్పులు అంటే తుపాకికాల్పులుగాదు. తుప్పగడ్డివామి కాల్పులు. శేబాదు చంద్రయ్య, లక్ష్మమ్మ మహాలక్ష్మమ్మలను పోలీసులు కొట్టినారని యిచ్చిన అర్జీమీద సర్కిల్ వచ్చి 6 తేదీ విచారిస్తే ఏలక్ష్మమ్మ. మహాలక్ష్మమ్మలు చెప్పలేదట. ఆరాత్రి రైటింగు కేసులో సాక్షి పల్లికొండ వెంకటనారాయణయ్య తాలూకా చెత్తకుప్ప తగలపెట్టబడింది 15 రూ. ధాన్యం 200 మోపులగడ్డి నష్టముంటుందని అంచనా. 7 తేదీ పగలు 11 గంటలకు అదేరైటింగ కేసులో మరొక సాక్షిఅయిన వరదా శ్రీరాములుశెట్టిగారి గడ్డివామి తగులబడ్డది. స్వంతదార్లే తగులబెట్టుకున్నారంటారు పోలీసు. సారంగధరలో చిత్రాంగిగూడా గాజపెంకుతో గీచుకొని సారంగధరునిమీద నేరం మోపలేదా అని వారివాదం.

యిండ్లదహనం

11 తేదీ నెల్లూరు తోటిపాళెంలో 12 యిండ్లు దహనమయినవి. యీ సందర్భములో గంగపట్నం యంగరు అనేవానిని అరెస్టుచేశారు.

వార్తాలహరి

● మన రాజధానిలో మాలు కంట్రోలు 16 తేదితో రద్దు.

● శాసనసభా కాంగ్రెసు పక్షపాతనాయకుని ఎన్నిక మార్చి 20 తేదితో రద్దు

● బెజవాడ పేరును విజయవాడగా మార్చినందున పాతపేరు ఇకమీద రద్దు.

● మొన్న మద్రాసులో జరిగిన భారత ముస్లిం లీగు యింకా సజీవంతో వుండాలనే తీర్మానించింది. గనుక వారిమీద సానుభూతి వంపాదింపులు అతి చాలా రద్దు.

● స్వదేశ సంస్థానాధిపతుల తన ఖర్చులు సాలుకు 10 లక్షలకు మించరాదన్నది మన ప్రభుత్వం. గనుక అంతకుమించి యికరుబారా ఖర్చులు రద్దు.

జీరక్ భాత్

పైత్య అజీర్ణములకు అన్ని షాపులలో దొరుకును

వ్యాపార నియమములకు;

Dr. S. Rajaram Rao, A. M. A. C.
TIRUPATI.

కొత్తపాళెం రైటింగ్ కేసు.

రైటింగ్ కేసులో 36 మందిపైన ఛార్జిషీట్ చేసి దాఖలుచేశారట.

పూర్వోత్తరయిందు ఒకరిమీద ఒకరు కొట్టుకున్నా రున్నారు పోలీసులు అదుపులో పెట్టకుండే ఏ... ఏకి ఎట్లుండుంటో, ఇంతకూ డి. ఎస్. పి. ... వారుపాప.

వాకాడు తోపువద్ద

17—3—48

న్యూ ఖాదిర్నానంద ప్రిమెటిక్ రియేటర్సు (మం...

మాయల మరాఠీ

నాట్యకళాధురీణ నాగేశ్వరరావు - చల్లా... శారదాంబ - మున్నగువారు నటింతు...

కావలి డి. ము. కోర్టులో

O. S. 229/46

వాదులు మూనె కోట్లింగయ్య వగైరా
ప్రతివాదులు (1) నయుశం కొండయ్య (2) ... వెంగయ్య (3) ఆ మల్లయ్య-

3 వ ప్రతివాదికి తెలియచేయునది ఏమనగా. వాదులుపొందిన పరిమనరీకి పైనలుకోర్టు దయచేయుంచవలసినదిగా పిటీషను దాఖలుచేసినందున నోటీసుపిత్తం 22-3-48 తేదికి వాయిదావేశియున్నారు. ఆరోజు పిలకేవలయున్న తెలుపుకొనవలెను.

రీమత్తి వెంకటసుబ్బయ్య, వాదుల ప్లీడరు

కావలి డి. ము. కోర్టులో

O. S. 9 of 1947 E. P. 251/47

వాది ముక్కికోలను బాలయ్య
ప్రతివాద్లు కానుల పినకొండయ్య వగైరాలు

(2) కానుల కొండయ్య (3) ఆ. పిచ్చయ్య (4) ఆ. శంకరయ్య (5) ఆ. రామయ్య 2 3 4 5 పైవాళ్ల అనెరుదుగార్డియన్ తల్లిరోశమ్మకు ఆజ్ఞాపన నోటీసు:-

యీ నెంబరున వాది విక్రియపత్రం పొందుటకు వారంటు దరఖాస్తును దాఖలు చేసినందున మీకు నోటీసుకు కె 17-3-48 తేది వాయిదావేశియున్నది ఆరోజు మీరు కోర్టుకుహాజరై మీకు ఆక్షేపణయున్నా తెలుపుకోవలెను. లేనియెడల యీవిషయం ఏకరోజు మన తీర్మానించబడును.

పులి రామయ్య B. A. B. L., వాదివకీలు.

SITUATIONS VACANT.

Applications are invited in the prescribed form which can be had from the Commissioner on payment of Rs. 3/- for the following posts so as to reach him on or before 22-3-48.

(1) Overseer:- Rs. 70-3-115 plus D. A. 18/- and Draughtsman 50-3-65-2-75 plus D. A 18/- Qualifications as per G. O. No.1656, L.A., dated 27-5-42 and

(2) TAP INSPECTER:- 35-2-55 plus D. A. 16/-and METER READER 30-2-40-1-45 plus D. A. 16/-. Qualifications as per G.O. No. 729 P, H. Dt. 15-3-14.

(3) Workshop Mechanic:- 35-2-55 plus D. A. 16/- must be expert carpenter with experience in repairs and manufacture of wooden carts and other conservancy plant.

APPLICATIONS from retired persons who are found to be physically fit will also be considered. Applicants must be prepared to appear for an interview before the Commissioner at their own expense if called upon to do so.

Commissioner,
Nellore Municipality.

తిలక్
విస్కీ
ఇంగువ
...ను రు 2-14-0 లు
...యారం మార్కు
కర్పూరం
మెంతాల్
...వోమపువ్వు
...చ్చకర్పూరం
...ధరలకు-
...హోల్ సేల్ గాను
...రీటెయిలుగాను
...నప్లయిచేయబడును
★
...ాల్ జీ చాంప్షీ & కో
30, గోవిందప్పనాయక వీధి,
జి. టి. మద్రాసు.

...శాస్త్రీయ ఆయుర్వేద
...షధములకు..
రసముద్రం ఫార్మసీ
రాజమండ్రి

కుష్ఠు ★ బొల్లి
...గములు గ్యారంటీ చికిత్స...
...డా॥ యస్. సుబ్బారెడ్డి & కో,
...పురం తా॥ గో॥ (via) ఉయ్యూరు M.S.M.

...పురుష లేహ్యం
ఆంధ్రదేశ
మునందు మొదటినుండియు
ప్రసిద్ధికెక్కినది.
...శ్వేశ్వర ఫార్మసీ, రాజమండ్రి

...మిత్ర సీసా 1-3 రు. 1—8—0
...వర్మనైన యింద్రియములను గట్టిపర్చి బలము
...ని వీర్యపుష్టి వంటో...కి విద్యుత్...
యస్. వి. శాస్త్రి అండ్ కో,
ముమ్మవరంపోస్టు (వయా) ఒంగోలు.

పేరుగాంచిన ...

ప్రఖ్యాతి చెందిన
లక్ష్మీ సుగంధ
పక్కపొడి
అన్ని చోట్ల దొరుకును
లక్ష్మీబీటల్ నట్ వర్క్స్
బ్రాడీపేట — నెల్లూరు
* ...

మాడల్ లాడ్జి - మద్రాసు
...భోజనం - గదులు - ...
... ఆశ్రమం ...
... వసతి ...
విధేయుడు,
తన్నీరు నరసింహయ్యశెట్టి
...గోవిందప్పనాయక వీధి, మద్రాసు.

పల్లెటూళ్లు

బస్సుల్లోమీద బడాయి

పల్లెల్లో, అంటే ముఖ్యంగా తాలూకా కేంద్రాల్లో అధికార్లు బస్సుమీద బడాయి చూపుతున్నారని అనేకమంది చెబుతున్నారనేది అబద్ధంకాదు. మనం ఎన్నిమార్లో కండ్లారచూస్తూనే యున్నాము. ప్రయాణీకులు బస్సునిండా యెక్కినతర్వాత తహసిల్‌దారు దర్వాజాముందరనో, సబిన్‌స్పెక్టరు దేవిడీముందరనో, వంట రావి ఆగి కదులు ఎప్పుడో హొటల్‌గూకినాక అయ్యగారు మందిమార్బలంతో బస్సు ఎక్కాగా బస్సు యేడుస్తూ కదులుతుంది. అయ్యగారు మాత్రం తనకు రిజర్వు చేయబడిన ముందు సీటులో ఠీమాగా కూర్చుంటారు. కాని ఆయన్ను ప్రయాణీకులు తిట్టుకోవడాలు, గొణుక్కోవడాలు కోర్‌గ్యాస్ సందట్లో నణగిపోతవి.

ఇంతకూ చెప్పవచ్చిందేమిటంటే. వారు యెక్కే బస్సువారి స్వంతంకాదు. ఆ సమయానికి అది బస్సు స్వంతదారుదీగూడకాదు. కేవలం ప్రయాణీకులదే. ప్రయాణీకులకోసం నిర్ణయించిన వేళ ప్రకారం అది సాగిపోతుండవలెను. ఏ ఒక్కవ్యక్తి తనకోసం బస్సులోని పెక్కురు ప్రయాణీకులను యిబ్బంది పెట్టరాదు. ఈ నియమాన్ని అచరణలో పెట్టవలసింది ఉద్యోగులు. కాని ప్రభుత్వోద్యోగులే యీ నియమాన్ని తుడిచివేయుచున్నారు. తమ స్వార్థానికి అడ్డువచ్చిన బస్సువారిని అమితంగా హింసించుతారు. ఎక్కడంటే అక్కడ, అనవసరంగా, ఎప్పుడూలేని చెక్కింగులు, దూతలు, యిరమెందుకుపోంది! తమకు సాధ్యమైన చిక్కులన్నీ కల్పిస్తారు. అజన్మం పగ సాధించుతూనే వుంటారు.

కాలం తిరిగిపోయింది, ఇనాందార్లు, జమీందార్లు, రాజులు, మహారాజులు, ఇండియన్ యూనియన్ మహాసముద్రంలో కలిసిపోతున్నారంటే యెవరి మహిమనుకుంటున్నారు? ప్రజల మహిమే.

కావున ఆ ప్రజలు మీరుచేసే బాయింను సహించబోరు. బుద్ధిచెపుతారు, మైమరచి మెలగకొండి.

★

వెలిగండ్ల

వెలిగండ్లకు — మొగళ్ళూరికి 4 మైళ్ళువున్నది. ఈనాలుగు మైళ్లు రోడ్డువేయించమని ప్రజలు యెప్పటినుండో అడుగుతున్నారు. ఈ మధ్య కోటవాండ్లచెరువుక్రింద మద్రాసు మాపరెంటింగ్ ఇంజనీరుగారి కాలు దిగబడినతర్వాతనైనా ప్రభుత్వం యీవిషయం ఆలోచించకూడదా? —కృష్ణమూర్తి.

లక్కవరం

జమీన్‌రైతు, పీడితబంధువు, ధర్మాత్ముడు, కొత్తరెడ్డి వెంకటరెడ్డిగారి మరణానికి మా సంతాపము. వారి కుటుంబానికి మా సానుభూతి.

—బ్రహ్మారెడ్డి - రా॥బ॥ రైతుసంఘం.

వడుగూరు

బయ్యారంమీద పొర్డరీ చేర్లాక్లతో కంపెనీయింట్లు ఛాళలుచేసి మ్యాక్లల్ కొట్టియుకాస్పెక్టరుకు ఎనిమిదింటిన కాంగ్రెసు పెద్దమనుషులెవరో మా ఎనిలేటి మంగలివరిగండి చెపుతారు.

—రమాషాహాచినవాల.

పిడిదేరు

గాంధిగారి అస్థికలను త్రివేణీ సంగమములో నిమజ్జనముచేయు సందర్భమున యిచ్చట అన్ని దేవాలయాలలో, మసీదులో, చర్చిలలో ప్రార్థనలు జరుపబడెను. గాంధిగారి పటానికి పూజలు, భగవద్గీత, ఖురాన్, బైబిలు చదవబాలు, భజనలు అన్నీ ప్రశాంతంగా జరిగినవి. —బి. వి.

ఆత్మకూరు

మూడాస్టరు మందివాడండి పేదసాదను ఆదరించి చూస్తారు. ఇలాంటివారు డాక్టర్లుగావచ్చేంటరుదు. మావూరి అదృష్టం. —రంగయ్య.

కోట

నేషనల్ సేవింగ్సు సర్టిఫికేటు A/2 372578 నాకు దొరికింది. స్వంతదారు వచ్చి తీసుకపోవచ్చు.

—జి శ్రీనివాసరావు,
మేనేజరు—హోల్‌కల్చరల్ సెంటరు.

ఉదయగిరి

అడిగంటే అమ్మయినా పెట్టదు. కావున జమీన్, యినాంగ్రామాల చెరువులరిపేర్లు, గవర్నమెంటు గ్రామాలలోగల పీటీక్కాము పూర్తివివరాలు సేకరించి ప్రభుత్వదృష్టికి తీసుకపోదలచాము. తాలూకాలోని మాకుమూలలుతిరగడం సాధ్యంకాకపోవచ్చు. కాబట్టి తాలూకాలో యావన్మందిప్రజలు వారివారి గ్రామాలలో సీటివసతులయొక్క పూర్తి వివరాలు సాధ్యమైనంతత్వరలో మాకు చేరునట్లు పంపగోరుచున్నాము. —ధనెంకుల నరసింహం.

రామగాంధీపురం

ఉదయగిరి తాలూకాలోగల కాకొల్లువారిపాలెం పేరును గాంధీజీ జ్ఞాపకార్థం రామగాంధీపురంగా మార్చబడింది. ఉత్తరప్రత్యుత్తరాలు యిక ఆపేరుతో జరుపమని ప్రజలు కోరుచున్నారు.

—నరసింహం.

రాపూరు

పంచాయితీబోర్డులోని వెన్నపూస ఎండదెబ్బకు కరిగిపోతూ వున్నదంటారు నిజమేనా? —ఒకరెడ్డి.

కావలి

మావూరికి మరపిచ్చిలేదు. దీనిభాగ పంచాయితీ బోర్డు ఆఫీసులో లేస్తున్నది. ఇది రాజుకోకుండా ఆర్పివేయండి. —ఒక పౌరుడు.

కాసరం (కాళహస్తి రా॥)

జమీన్‌దారు యొక్క కాసాబంట్రోతు రాగి గాంధిగారిని తిడుతూవుంటాడు ఈ అన్యాయం యెక్కడన్నావున్నదా? —రామయ్య

దంపూరు

12 తేది మహాత్ముని అస్థినిమజ్జనదినం యర్రమాకుల శంకరరెడ్డిగారి ప్రోత్సాహంతో రాజయ్య నాయుడుగారి ఆధ్వర్యాన జరిగింది. వెయ్యమందికి అన్నదానంకూడా జరిగింది. —ఓ. వి.

అనుమసముద్రంపేట

15 తేది హజరత్తు వినోద నాట్యమండలివారు సమావేశమై అబ్దుల్లాసాహెబును అధ్యక్షుడుగాను రాజా వెంకటేశ్వర్లుగారిని కార్యదర్శిగాను యెన్నుకొన్నారు. —సుబ్బారెడ్డి.

కిసాన్

★

నీజాతికి నే వెన్నెముకనురా
నీప్రతిభకు నేనొక ముత్యమురా
నీయింటికి నేనొక జ్యోతినిరా
నీపాలిట నేనే దైవమురా।
కష్టములన్నీ నావేరా
కానుకలన్నీ నీవేరా
కాయముమంటీ కారేసిరును
కాంవాహినీ కనుమన్నదిరా।
భూమిపన్నులు నావేరా
సీటిపన్నులు నావేరా
ప్రభుపుతన్నులు నావేరా
ప్రభుత్వకన్నులు నామీదేరా।
ప్రజలందరకు వెన్నతినైనా
పిడికెడు మెతుకుకు లేడేరా
పరులప్రాణములు కాపగల్గినా
నరులెవ్వరు నా గోడువినరురా।
నేటిరైతుయే రేపటిరాజని
నెవ్వరులోనే చెప్పుతారురా
నేజన్మములో నోచుకుంటినో
నిక్కవముగ యమలోకమురా।
ప్రజాప్రభుత్వము పేరుకేనురా
పరప్రభుత్వమును బోలియున్నదిర
కష్టాలన్నీ తీరిపోతవని
కలలనుగనిన నా గతేమిరా।
నేనెవ్వరనో నెరుగకుందువా
స్వార్థరహితుడవి తెలియలేవురా
సరగునరారా కఠినహృదయుడా
సత్వరమే నను దరిజేర్చుమురా।

—జూనియర్ కళా.

ద్రాక్షారామ

కేవరి వెంకటాద్రియ్యగారి అధ్యక్షతక్రింద బాపూజీ పవిత్రఅస్థి స్మారకసభ వైభవంగా జరిగింది పేదలకు అన్నదానము, హరిజనులకు శివునిగుండ ప్రవేశము జరిగినది. —తా. కాం. కార్యదర్శి

ఇందుకూరుపేట

ఇందుకూరుపేటలో 8 వ తేది రాత్రి పాటూరు శ్రీ వినాయక బాలభక్త సమాజం "పాండవవుద్యోగవిజయం" అను నాటకమును ప్రదర్శించిరి. కృష్ణుడు, ధర్మరాజు, అర్జునుడు, అశ్వత్థామ, అభిమన్యు పాత్రలను ధరించినవారు బాగుగా నటించిరి. అశ్వత్థామకు పద్యనాలిటీ బాగుగాలేదు.

—యిబ్రింరెడ్డి రంగారెడ్డి.



కాశ్మీర తగాదా విషయమై భద్రతాసమితిలో వెళ్ళిన భారత పాకిస్థాన ప్రతినిధులు గోపాలస్వామి అయ్యంగారు జఫ్రుల్లాఖాన్ గారలు.

ప్రపంచ విప్లవ సందేశం 3

వినరయ్యా ఇక విప్లవ చరితము!

★ ఫ్రెంచి మహావిప్లవం ★

★ చుండి జగన్నాథం —

ప్రజలు బాస్టయిల్ కైదుపై దాడిచేశారు. దేశశక్తిని విడిపించి, దానిని వశపరచుకుంటారని పరిషత్తు పెద్దలు ఎన్నడూ ఊహించలేదు. ఈ సంఘటన పరిషత్తుకు గొప్పబలం కల్గించింది. అంతట పరిషత్తు ఏకగ్రీవంగా "మానవుని, పౌరుని హక్కులు, అధికారములు" అనే ఘోషణాపత్రమును ఆమోదించింది. పరిషత్తులో అభిప్రాయభేదములు లేకుండా ఆమోదం పొందిన పత్రమిదే.

అందులోని విషయములు నేడు మనకు అతిసాధారణంగా కన్పించవచ్చును. అప్పుడు అవి ఐరోపాలో అధికారంలో వున్నవారికి అతి విపరీతంగా కన్పించినవి. అందులోని ప్రతిశబ్దం అధికార రోగపూరిత బంధితాంధకారలోకానికి గుండెబ్రద్దలు చేసినవి. అప్పుడు యూరప్‌ఖండాన్ని ఆవరించిన అతిమోహాతిశ ఫ్రెంచిమహావిప్లవం చేరింది వుండకపోతే, పారిశ్రామిక ప్రపంచానికి ముందడుగుపడదు. అది లాగాయతు పోషకులకొరకై పరిశ్రామికంలో నడిచే సంగ్రామానికి మార్గం అప్పుడేఏర్పడింది.

ఆ పత్రములోని విప్లవతాత్పర్యం రాచనగరుకు తెలిసింది. నగరిలో అంతా జాగరూకులైనారు. దాని సంతకంపెట్టడానికి ప్రభువరేణ్యుడు నిరాకరించినాడు. ఒకగొప్ప సిద్ధాంతసంబంధమైన మీమాంస వచ్చిపడింది. కాని పరిషత్తుపక్షం గెల్చేదారికనబడలేదు. విప్లవకరమైన చర్యద్వారా తనకోర్కెను ఈడేర్చుకునే సంకల్పం పరిషత్తుకులేదు. పట్టణంలోని మూడవ భాగం రాజుగారితో రాజీమార్గాన్ని వెతికింది. రాజే, రాచనగరు ఉన్నట్టి పారిస్‌నగరాన్ని బలవంతముగా ఆక్రమించుకోవాలని ఆలోచించారు. అందుచేత మితవాదులు సైగం ప్రజాపోరాటం సంకటులలిగినారు. కరువు, కాటకం సమీపించినవి. జీతానాలో సైపాలేదు. ఈ వాతావరణంలో అంచెలత మానసులైవుండిన ప్రజానీకం — రాచనగరు తమసతాన్ని విరోధించినదనేసరికి - ఉద్రేకంతోపొంగింది.

పారిస్ మందలములలో ప్రజల మిలటరీ తయారీ బాగావున్నది. రాచనగరు చాలా ఒక ప్రజావిరుద్ధ ప్రదర్శనం జరిగిందని తెలియగానే, ప్రజలు రంగంలోకి దుమికినారు. అక్టోబరు 4వ తేదీన తీవ్రవాదులైన దాంటన్, మారట్, డూస్లెలా గారలు ప్రజలను ఉద్రేకపరచి, చర్యకై ఉసిగొల్పినారు. మరునాటిదినం మహిళల ఊరేగింపు ఒకటి రాజీని ద్వేషిస్తూ, వర్సైల్సు పురవీధులలో పడింది. దానివెంట కొందరు పురుషులూ వెళ్లినారు. నేషనల్ గార్డులో వెంటనే లాఫయట్ నగరికి పరుగెత్తి, సర్వనాశనం కాకుండా రక్షించడానికి సంకల్పించినారు. జనం నగరును ఆక్రమించుకున్నారు, ఒక చుక్క రక్తం చిందలేదు. అవసరం లేకపోయింది. నగరులోనివారు, రాజకుటుంబము భయపడినారు. తమకు దిక్కుతోచలేదు. కొన్ని గంటలు ఆవిధంగా గడచిన తర్వాత, రాజును పారిస్ నగరంలోని రాజప్రాసాదమునకు తెచ్చారు. అతిపసంలోని గ్రంథాలయంలో ప్రకము బాస్టైల్ చరిత్రించుంది. దానిని తెప్పించి ఫ్రెంచివారు జాగ్రత్తగా పదునుకున్నారు. ఆంగ్లదేశంలో ప్రజలు చెమరు తిరిగిన బాస్టైల్ ఈల ఎగిరిపోయింది.

ఫ్రెంచి ప్రభువరేణ్యునకు బాస్టైల్ సింహాసనం చేర్పించినారు. ఘోషణ పత్రం మీద రాజచంద్రుని సంతకం పడింది.

'మానవహక్కుల, పౌరుల అధికారపత్రం'లోని కొన్ని ముఖ్యాంశములు:

1. మనుష్యులు సమానజన్ములు. స్వేచ్ఛ వారికి సహజము. ఆ విధముగనే వారి హక్కులు సమానములు. ప్రజలకుగల్గే ఉపకారమునుబట్టి అధికారముల అంతస్థులు నిర్ణయం కాగలవు.

10. ఒకవిధమైన అభిప్రాయము కల్గివున్నందుకై ఏ వ్యక్తికి బాధ వుండకూడదు. మతవిషయకమైన అభిప్రాయములుకూడా బాధాకరములు కారాదు. శాసనబద్ధమైన సామాజిక జీవనమునకు ఆ అభిప్రాయములు ఆటంకములుగా వుండనంతవరకు భావస్వాతంత్ర్యం పరిపూర్ణంగావుంది.

14. స్వయంగా లేక ప్రతినిధుల ద్వారా పబ్లిక్ పన్నును నడిపించే విషయంలో స్వేచ్ఛగా తన అభిప్రాయాన్ని వెల్లడించే అధికారం ప్రతివానికీవుంది. జమా సమూహం, దానివ్యయం, వినియోగించే కాలవ్యవధి ప్రజలంతే నిర్ణయంకావలెను.

2. సర్వాధికారమునకు మూలము జాతి. ఏ ఒక వ్యక్తిగానీ వ్యక్తుల సమూహముగానీ, జాతి నమ్మకించని అధికారమును చలాయించలేరు.

(4 పేజీ కొరవ)

19 పెద్దస్కీములు అమలుపరుపు రిజెర్వాయరు 31 కోట్లను ఇంతకుముందర ప్రభుత్వ కూర్చిపెట్టినది. ఈ రిజర్వును అందుకు వినియోగపెట్ట ప్రభుత్వం యత్నించవలెను.

పబ్లిక్‌వర్క్సు శాఖలో అవినీతి

పబ్లిక్‌వర్క్సు శాఖలో అవినీతి హెచ్చుపెరిగివున్నది. దీన్ని మాన్పించి రైతులకు కొంతసహాయము చేయవలయునని ప్రభుత్వంను నేను ఆశిస్తున్నాను.

బెజవాడ గోపాలరెడ్డిగారి వుపన్యాసం

కావలితాలూకా పొదలకు చిరకాలంగా నేను చేసిన ఒక వాగ్దానాన్ని నేను తీర్చుకున్నందుకు చాల ఆనందిస్తున్నాను. అది శక్తవత్సలం, చీఫ్ ఇంజనీర్లను ఇచ్చటికి తీసుకురావడమే.

ఇరిగేషన్ విషయమై రివెన్యూ, పబ్లిక్‌వర్క్సు శాఖలు ద్వైతంగావుండు పద్ధతిని తొలగించుటకు ప్రభుత్వం నిశ్చయించుకొన్నది. చెంగల్పట్టుజిల్లా ప్రయోగపూర్వకంగా ఈపద్ధతిని పరీక్షిస్తున్నారు. త్వరలో ఇతరజిల్లాలకుకూడ విస్తరింపుటకు ఏర్పాట్లు చేయబడును.

వ్యవసాయావసరాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయుటకు 6 కోట్లు ఖర్చుచేయ ప్రభుత్వం నిశ్చయించుకున్నది.

చిరకాలంనుండి పెన్నమీద వంతెనకోసం ఆందోళనవున్నది. ఈ విషయంలో ఏప్రిలులో దర్యాప్తు సమాప్తిఅయి భారతప్రభుత్వంవారి అనుమతికోసం పంపదలచుకొన్నాం.

కర్షకులలో జాగృతి హెచ్చుచున్నది. కాని వారి కోర్కెలనంతా తీర్చవలయునని ధనము అత్యవసరం. అందుచేత కొన్నిస్కీములు వెనుకముందులైతే ఓపికవహించటం యుక్తం.

చీఫ్ ఇంజనీరుగారి పల్కులు

తరువాత చీఫ్ ఇంజనీరు అల్ వెంకటాచారిగారు ఈ ప్రాజెక్టువిషయమై వివరిస్తూ నివేదించారు.

ప్రణాళికలను మూడురకాలుగా ప్రభుత్వంవారు విభజించారు. దీర్ఘకాలప్రణాళికలు, మధ్యకాలప్రణాళికలు, కొద్దికాల ప్రణాళికలు.

మన ఆహార అవసరాలు నేడు 70 లక్షల టన్నులు. 6 సంవత్సరాలకు ఇంక 80 లక్షలను ఇది పెరుగును. మనం ఇందులో వుత్పత్తిచేయునది కేవలం 50 లక్షలు మాత్రమే. ఈ అధికమైన జనాభాను పోషించుకోవాలంటే ఇంక 60 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకురావాలి.

ఈ అదనపుభూమిని సాగులోకి తెచ్చుటకు ప్రభుత్వం 300 కోట్లు అంచనావేసి స్కీములు తయారుచేసినది. ఇందులో 300 చిన్నస్కీములు 15 మధ్యతరగతి స్కీములు. కృష్ణా—పెన్న—గండికోట—లోయరు భవానీవంటి పెద్దప్రాజెక్టులను నిర్మింపపూనుకొని వున్నది.

కేంద్రప్రభుత్వ సహాయం

ఈ ప్రాజెక్టుల విషయంలో ఆర్థికంగా చిక్కులు వచ్చునేభయంలేదు. ఇటీవల కేంద్రమంత్రి గాడ్గిల్‌గారు యిచ్చటికివచ్చినపుడు కావలసినంత ధనసహాయంచేయ సిద్ధంగావున్నామని స్కీములు తయారీకావడమే తొందరఅని అన్నారు.

నెల్లూరుజిల్లాకు సంబంధించినంతవరకు 40 స్కీములున్నవి. అందులో కావలితాలూకాకు సంబంధించి కొన్నిస్కీములువున్నవి. అందులో మన్నేరు, ఉప్పుటేరు, పాలేరు ముఖ్యమైనవి.

తీర్మానాలు

భారత జనకుడు బాపూజీ అకాల దుర్మరణమునకు సంతాపం వెలిబుచ్చుతూ ఆయన ఆత్మకు శాంతి పొందుగాక భగవంతుని ప్రార్థించిరి.

ఇరిగేషన్ విషయమై ప్రత్యేకంగా శోధనచేయుటకు కావలి తాలూకాకు స్పెషలు డివిషన్ ఏర్పాటు చేయమనికోరిరి.

సరసమైనధరలకు కూలి నాలి చేయువారికి గింజలు దొరుకుటకు న్యాయధర స్టోరు నొకదానిని నిర్మించుటకు ప్రభుత్వంవారిని కోరిరి.

కృష్ణా-పెన్నారు ప్రాజెక్టును బడ్జెటులో మూలముంచి దానిని పరిశోధన సాగించినందుకు ప్రభుత్వంవారిని అభినందించుచూ దానితోపాటు చిన్న చిన్న స్కీములను గూడా అమలుపరచమని ప్రభుత్వంను కోరిరి.

ఈ కంట్రోలు విధానాన్ని అనుసరించి సందుకు సంతోషిస్తూ తాలూకా తాలూకాలమధ్య మిగులు ప్రాంతాలనుండి తరుగు ప్రాంతాలకు బియ్యం రవాణామీదనుండే నిషేధాన్ని ప్రభుత్వం తొలగించమని కోరిరి.

అధ్యక్షుని వుపసంహార వచనములతో కార్యదర్శి వందనసమర్పణముతో సభ ముగిసినది —మా.వి

ఇండియన్ యూనియన్‌లోచేరిన ఏ మహారాజు గూడ సంవత్సరానికి 10 లక్షల రూపాయలకంటే ఎక్కువ ఖర్చుపెట్టకూడదని భారతప్రభుత్వం ఒక నిబంధన పెట్టినది.



పొటాటో హార్వెస్టరు,
అంటే ఉర్లగడ్డలను భూమినుంచి పైకితీసే యంత్రం.

మాడరన్ కేఫ్
అల్పాహార — భోజన — వసతిగృహము
ట్రంకురోడు :: నెల్లూరు
★
రేట్లు తగ్గించబడినవి
భోజనం పూటకు 0-8-0 మాత్రమే
★
★ శుచి - రుచి - గల వంట—
★ వినయ - విధేయతగల పరిచర్య—
★ సౌఖ్య - ఆనందము నిచ్చు వసతులు
చూచి అనుభవించిన మీకేతెలియును
రండి! రండి! రండి!!

పక్షవాతమునకు
PARALYSIS CURE (Regd)
మామందు అమోఘంగా పనిచేస్తుంది. ఒక్కొరి దారనుండి మిమ్ముల విముక్తులజేస్తుంది. దీనికి పథ్యముదరలేదు. వారంమందు రు. 7—0—0
డాక్టరు బొమ్మా శేషయ్య
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు

ఆయుర్వేదౌషధములకు
వేంకటేశ్వర ఆయుర్వేదాలయం
చింతలూరు
బ్రాంచి. ట్రంకురోడ్డు, నెల్లూరు

Sakaria Medicated Tooth Powder Nellore
పండ్లపొడి వాడండి
★
సాకరియా
నెల్లూరు

నయము లేదన్నవారికి
రు 100 లు బహుమానం
Hydrocele Cure
— ఆపరేషన్‌లేకుండా —
బుడ్డలు, వరిబీజములు, అండవాతములు, మొలలవ్యాధి గ్యారంటీగా బాగుచేయబడును. యేలాటి సందేహంలేదు - పథ్యంలేదు.
డా॥ యస్. వెంకట్రాయులు బ్రదర్సు I. M. P
డోర్ నెం 175 రు ట్రయినింగుస్కూలు ఎదుట, హాస్పిటల్‌రోడ్డు, సంతపేట - నెల్లూరు.

దంతరోగాలన్నిటికీ
దంత చికిత్సలకుగాని — పండ్లు కట్టుటకుగాని వీరిని చూడండి
★
డాక్టర్. యస్. కె. రావు
కోమలవిలాస్ మిద్దెమీద.
ట్రంకురోడ్డు — నెల్లూరు

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. చేసిన ఆర్డరు వెంటనేచేసి యివ్వబడును.

జమీన్ రైతు
సంవత్సరం చందా రు 6—0—0 లు
విడిప్రతి 0—2—0

కుష్ఠు ★ బొల్లి

తప్రకనుసు — గ్యారంటీ చికిత్స — లజర్శఖ

వాడబడుచున్నవి మా ఔషధ రాజములే !!

డాక్టర్ యం. సుబ్బారెడ్డిగారికి
యం. డి., & హెచ్. ఎస్., ఎల్. సి. పి. ఎస్., గోపాలపురం.

అయ్యా!

ఫిబ్రవరి 1938 కు ముందు మీ విచిత్రమైన కుష్ఠురోగ నివారణౌషధమును తీసుకున్నాను. నా వ్యాధి 3 భాగములు కుదిరినది. గుణము బాగుగానున్నందున నా స్నేహితులు షుయాలీ తాలూకా వాస్తవ్యులు వెంకటేశంపిళ్ల, పెరుమాళ్ళగార్లకు మీ చికిత్సను పొందమని సంపాదిచ్చితిని. నేనిదివరలో పుచ్చుకొన్న మందు రెండవతరగతి మందు. మీ మొదటితరగతి మందు ఇంకా శీఘ్రమైన గుణమిచ్చి వ్యాధివ్యాప్తిని అరికట్టునని తలుస్తాను. సాధ్యమైనంత త్వరలో మీ మొదటితరగతి కుష్ఠునివారణ మందుయొక్క పూర్తివివరమును దయచేసి పంప ప్రార్థన.

[సం] కె. అగోరంపిళ్లె.
సివక్కం — టి. నరుంజేరిపోస్టు — ద॥ ఇండియా.

10 భాషలలో కేటలాగులు, యోగ్యతాపత్రములు
ఉచితము!

రెడ్డి & కో., (రిజిస్టర్డు)
గోపాలపురము, తణుకు, తూర్పుగోదావరిజిల్లా.
బ్రాంచి ఆఫీసు : కాపువీధి — నెల్లూరు.

నేతాజీ ఆమ్లా హెరాయిల్



శీతల పరిమళమును కలిగివుండును.

★

వనమూలికలచే తయారుకాబడినదని గ్యారంటీ యివ్వబడినది.
శిరోజములను వృద్ధిచేసి నల్లపరచుటలో సాటిలేనిది
రెండవమారు వాడుటకు మిమ్మలను ప్రేరేపించి వాడునట్లుచేయును
పోస్టేజి ప్రత్యేకం * వెల సీసా 1-కి 1-8-0

శ్రీ కృష్ణా సోపువర్క్సు (రిజిస్టర్డు) బెజవాడ.

కాకర్ల కామాక్షయ్య

పక్షవాతనివారణడిపో

మా "భువనేశ్వరిగుళికలు" (రిజిస్టర్డు) పక్షవాతం - రుద్రవాతం - నర్సు - తిమ్మెర్లను త్వరలో గ్యారంటీగ కుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధముమాత్రమేవాడుడు. వ్యాధి వివరం తెలుపుడు. ఇంతకుమించినది ప్రపంచములో లేదు.

8 రోజులకు ఔషధము రు 7-0-0 లు ★ ప్యాకింగ్‌పోస్టేజి వేరు.

"ఆయుర్వేదకేసరి" - "వైద్యవిశారద" కాకర్ల వెంకటప్పయ్య,
పక్షవాత స్పెషలిస్టు (రిజిస్టర్డు), ఆయుర్వేద ప్రాక్టీషనరు - 174, కాకర్లవారివీధి — నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును

డాక్టర్ పిళ్లా పాపయ్య పాత్రుడు అండ్ బ్రదర్,
11. దక్షిణమాడవీధి, మైలాపూరు, మదరాసు.

కుంభకోణము బ్రాంచి : 7. సారంగపాణికోవిల, తూర్పువీధి. | తిరుచినాపల్లి బ్రాంచి : 16. పుగేశయపిళ్లెవీధి, తెప్పకుళం. P. O.

అన్ని మందులషాపులలోను దొరకును.

మూడంకాల నాటిక

రైతు సిపాయీలు

శ్రీ శిష్ట్లా ఉమామహేశ్వరరావు ఎం.ఏ.

తృతీయ దృశ్యం

(అంకమపిడు గృహం వంటయింట్లో సోమిదే వమ్మ పని చేస్తూంటుంది. కూర్చుని క్రిష్ణమనాయుడేదో తింటూంటాడు. వక్కన సాంతోకంచులోటా)

సో:-ఇంకేచెప్పేది. నేనముకుంటి నువ్వు దూరం నుంచి అలిసి సొలిసి వచ్చావుగదా, పోనీ చౌదరిగారింట్లోనే వాకిటగదిలో రాత్రికుండిపోదువుగావని అనుకున్నా కమలగారితోగూడాచెప్పాను. రాత్రంతా విడ్రిపోతే పొద్దునే పెండ్లికొడుకల్లే మీయింటికెళ్లామ్మి.

క్రి:- ఆ, నాకేం అలుపుగాలేదండి

సో:- అలుపుగాలేదు? అట్లాఅవమోకు. నాకు గట్టిగాతెలుసు నువ్వలిసివచ్చావని. ముందుపాలుతాగు.

క్రి:-మా అవిడను. మా పిల్లలను చూడాలండీ.

సో:- నిజం నిజం. నాకూ చూడాలనివుంది. పెండ్లి తరబడి విడిపోయిన భార్యాభర్తలు కలిసినప్పు డెట్లావుంటుందో చూడాలని బాగావుందినాకు. అందుకనే రాత్రికి నువ్విక్కడుండిపో పొద్దున్నే నేగూడా వచ్చి పంపిస్తా. ఈరాత్రి చూచావుగదా చౌదరొచ్చాడని యీయింటవేడుకగావుంది. నాకు తీరుబడేలేదు.

(శీతగాడు ప్రవేశం)

శీ:- సోమిదేవమ్మగారూ రాతయ్య వండ్లబుట్ట తెమ్మంటున్నారు.

సో:-నీకేం కండ్లు పోయినయ్యా. అవేం నీ యెదుట తీసుకుపో. అయినా యీ పండగరాత్రి ఎవర్నేమనగూడదులే. పో.

క్రి:- చౌదరి ఇంటికిరావడం పండగేనండీ. యీ త్రిదశంలో ఆయనంటే ప్రతివాడూ ప్రాణమిస్తాడు.

సో:-నిజమే. ఆయన బాలామంచివాడే. ఆయన తండ్రి అంతే. చూడూ, పాలల్లో పంచదార వరిపోయిందా. లేదనుకోకు. నాకుగు ఇస్తాయిన్నాయి నీకెంతచెట్టినా నీయిణం తీరదు. చౌదరి ప్రాణం కాపాడినవాడివి. ఏదీ ఆకథంతాఒకసారిచెప్పు. ఆయన పోరాటం ఆగుర్రం చావడం, ఆయన పడటం, నువ్వాయన్ను మోసుకెళ్లడం. నాకు అక్కడ కాస్త యిక్కడకాస్తా చెప్పారు. అంతే. నువుచెప్పాలి. పూవసుచ్చినట్లు ముందీ అప్పాలుతిను. (హహహ అని నవ్వుతుంది)

క్రి:- (తనలో) ఇప్పటికి ముప్పైమూడుసార్లు (బిగ్గరగా) టూకీగా జరిగిందేమిటంటే……

సో:- జరిగింది టూకీగా ఎట్లా జరుగుతుందీ. ఉన్నదంతా ఉన్నట్లుచెప్పు కథను టూకీగా చెప్పగూడదు. అందులో మాయింటివాండ్లు చేసినపనుల గురించి చెబుతుంటే చెరుకు నములుతున్నట్లుంటుంది గద యెంతసేపైతే అంతమంచిది. ఎంతనమిలితే అంత నంజాడు. ఊ కానీ కానీ నేనే అట్టునదుతున్నా ముందీ వేడివేడి కంకి తిను. (లోనుంచి 'సోమిదేవమ్మా సోమిదేవమ్మా' అని కేక) వస్తున్నా వస్తున్నా ఓసిక! ఓసిక:

క్రి:- ఏముందండీ! ఇదుగో నేలమీద యీ బొగ్గుతో గీస్తున్నా చూడండి. ఇక్కడ శత్రువులున్నారు. ఇక్కడ మేమున్నాం. మీరే శత్రువనుకోండి!

సో:- నేనా మారైతు శత్రువునునేనా! ఉహు!

క్రి:- పోనీ నేననుకోండి!

సో:- ఛీ నువ్వేమిటి ఆయన ప్రాణం కాపాడినవాడివి.

క్రి:- ఈ మొక్కజొన్నకంకే అనుకోండి.

సో:- నే చేతులారార కాల్చి నువ్వుతినడానికిచ్చిందా ఛీ!

క్రి:- పోనీ యీ దీపపుప్రెమ్మా అనుకోండి.

సో:- ఆ సరే! అయితే యీ గీతలన్నీ ఏమిటి

క్రి:- సైన్యాలుతల్లీ! ఊ యీపాలలోటా మన పెద్దరైతనుకోండి!

శత్రువిట్లా మీదికొచ్చేస్తున్నాడు.

(శీతగాడు ప్రవేశం)

శీ:- సానులకు చందనం కావాలిట. ఇంకా అప్పాలు కావాలిట.

సో:- చందనమదుగో. మూడు గంటలయింది అక్కడపెట్టి. ఇంకా అప్పాలా? అయిపోయినాయివ్వరే. ఊ పట్టుకుపో.(శీతగాడునిష్క్రమణం)

ఊ! కానీ కానీ

క్రి:- ఇట్లా శత్రువు పోడుగావచ్చి చౌదరిమీద వడ్డారు.

(లోనుంచి 'సోమిదేవమ్మా సోమిదేవమ్మా' అని కేకలు)

సో:- సోమిదేవమ్మా వల్లకాటమ్మా. నేలేకుంటా ఒకరియ పని జేసుకోలేరు. ఏంకావాలి! ఒక్క నిముషం పోయివస్తానుంటేం?

క్రి:- నేగూడా పోరానండి!

సో:- ఓట పోవాకేం. ఒటికొలోవస్తా!

(శీతగాడు ప్రవేశం)

సో:- మేడమీదిగదిలో లోషాలు కావాలెనియేదండి!

శీ:- లోషాలు కావాలెవా? ఇప్పుడు నాచేతులో వుండెనే (లొంచి తముడుకువి) ఓహా! నాదగ్గరలేదుపో వెధవా! (శీత నిష్క్రమణ) ఇట్టాంటిరోజున తిట్టగూడదుగాని…. ఆ ఆ క్రిష్ణమనాయుడూ ఏం చెప్పావ్! అనెమ్మా శత్రువా!

క్రి:- అవును యీ పాలలోటా చౌదరి-ఇదేమిటి యీలోటాలో కాగాలెవుండే!

సో:- ఆ అదే లోషాలు. ఒరే. చూశావా! ఓరేయి శీతగాడా! ఓరేయి ఓరేయి. ఇదుగో యీపెనితీసుకుపో. తలుపుతీయ్యాకు. లోపలికొద్దులే నువ్వు

శీ:- (గడపలోనుంచుని) ఓమాటుందంతీ!

సో:- నీకెప్పుడేదో మాటుంటుంది. ఏమిటా ముంచుకుపోయిందీ?

శీ:- ఆరికాదండీ! మీ దబ్బులనండండీ!

సో:- ఏముచ్చింది నా దబ్బులనంచి.

శీ:- మీరు పెంచుకుంటా పెంచుకుంటానన్నా వరహాలనే కుర్రోడు! వాడు వెచ్చాడు!

(ప్రవేశం ముత్యాలూ వరహాలూ)

సో:- (తనలో) తండ్రీబిడ్డలూ ఇప్పుడిప్పుడే గుర్తుపట్టకూడదు, తమాషాచూద్దాం! (బిగ్గరగా) ఆ! నువ్వుపోరా-

ము:- ఈ కొత్తమనిషెవరు బొడ్డమ్మా?

వ:- నే చెబుదామనుకున్నమాట మరిచిపోయీ అయమ్మ చూడంగానే-

క్రి:- ఎంతముద్దొస్తున్నారీ పిల్లలూ!

సో:- (తనలో) పిండ్లకీతవినంగతి తెలీదు- ఇతనికి పిండ్లసంగతితెలీదు. (బిగ్గరగా) ఆ! బిడ్డలూ, రాత్రివేళవచ్చేరేం?

వ:- నేనేం చెబుదామనుకున్నానంటే— తండ్రి) కొడుకు లోంబ్నొకరు చూసుకుంటాడు) నేనేం చెబుదామనుకున్నానంటే—

ము:- హిహిహిఅని నవ్వుతూ) ఈదబ్బులసంచీ చిట్టడవిలో దొరికిందని చెబుదామనుకున్నాడు—మరిచిపోయాడు- ఇంటికిపోతుంటే దొరికింది-

వ:- అవును అది మీదేమోఅనుకున్నాం.

సో:- నాదేఅది ఎందుకనుకోవాలి?

వ:- ఈయింట్లోవాండ్లకు కాకపోతే యీసొమ్మింకెవరికుంటుందీ?

సో:-(తనలో) ఇది మీదెవ్వరిదీకాదు! (బిగ్గరగా) ఓహో ఎరే మీనమ్మకంగురించి చౌదరిగారితో చెబుతా పదండి (తినుకుపోకపోతే ఒకళ్ళనొకళ్లు గుర్తిస్తారేమో అనుకుంటూ వాండ్లను నాయిడికి మధ్యగా వచ్చి) పదండి పదండి!

వ:- (గుమ్మందగ్గిరాగి) ఆయననుచూస్తే కొయిద్దే వున్నారే!

సో:- అయితే నీకేంపద!

ము:- నాన్ననెరుగునేమో అడుగుదాంఆయన్ను!

సో:- (ముత్యాలు మూతిమూస్తూ) అట్లా అందర్నీ అడగొచ్చునా? పదపద!

(ముగ్గురూ నిష్క్రమణం)

(కమలగారు రాతయ్య ప్రవేశం)

రా:- చూదండి నాయుడుగారూ! రెండుబండ్ల సామాను లొచ్చాయి- అవి మీ ఇంటప్పు ఇంకెవ్వరికీ చేర్చేరుచెయ్యడట చౌదరిగారుట- చౌదరిగారు మిమ్మల్ని తవిపిచెయ్యమన్నారండీ!

క్రి:- ఎంతకంగారు! ఇంటికిపోదామంటే మళ్ళీయీపని? అసామానాయేళ్లో సారేకారాకపోయినాయీ ఇవ్వాళరాత్రి ఇంటికిపోతానా? పదేపదా-

(నిష్క్రమణం)

— వరసా.

రైతు పంచాంగము

—సర్వజిన్నామ సంవత్సర, ఫాల్గుణ శుక్లపక్షం—

13—3—48

శనివారం, తదియ, రా, తె, గం 5-12 ని॥లు వరకు, రేవతి, పా॥ గం 6-27 ని॥లు వరకు, శేష వ్యాఖ్యం, ఉ॥ గం. 6.27 ని॥లు వరకు, వృష. దివారాత్రియందు వర్జ్యంలేదు, అహస్సు 29-44 పూర్వాభాద్ర 4 మీనేరవి 42, తూర్పు ఆగ్నేయ దిశలతప్ప, మిగత దిక్కులు, ప్రయాణమునకు ముఖ్యము, రాహుకాలం ఉ॥ గం 9.0 లు మొ గం. 10.30 ని॥లు వరకు, కుంభ కు 4.3 చ. —2

14—3—48

ఆదివారం, చవితి, రా, తె, గం. 5.15 ని॥లు వరకు, అశ్వి, పా॥ గం 6-21 ని॥లు వరకు, వ, గం. 2.11 ని॥మొ గం. 3.51 ని॥లు వరకు వర్జం, రా, తె, గం. 4.5 ని॥మొ గం 5.43 ని॥లు వరకు, వర్జం, రాహుకాలం, సా॥ గం. 4-30 ని॥మొ గ 6.0 లు వరకు మీన కు 0.1 చ.2

15—3—48

సోమవారం, పంచమి, రా, తె, గం. 4.46 ని॥లు వరకు, భరణి, పా॥ గం, 6.45 ని॥లు వరకు, దివా రాత్రియందు వర్జంలేదు, రాహుకాలం, ఉ॥ గం. 7-30 ని॥మొ గం. 9-0 లు వరకు, విషువద్దినము లేష కమక. మదినము కు 0-10 చ 3.

16—3—48

మంగళవారం, షష్ఠి, రా, తె గం 3.51 ని॥లు వరకు, కృత్తిక, పా॥ గం, 6.40 ని॥లు వరకు, వరకు, ఉ॥ గం, 6.40 ని॥మొ గం. 8.16 ని॥లు వరకు, రాహుకాలం సా॥ 3.0 ని॥మొ గం. 4.30 ని॥లు వరకు కు 0-18 చ 4.

17—3—48

బుధవారం, సప్తమి, రా, గం. 2.32 ని॥లు వరకు, రోహిణి, పా॥ గం 9.11 ని॥లు వరకు. వ, గం 10.17 ని॥మొ గం. 11-51 ని॥లు వరకు, వర్జం, రా, గం. 11-30 ని॥మొ గం. 1.2 ని॥లు వరకు వర్జం, ఉత్తర, ఈశాన్యదిశలు తప్ప మిగత దిక్కులు ప్రయాణంచేయతగిన సుదినము, పశ్చిమ, వాయుదిశలకు, ప్రయాణంచేసినందున శ వ్య క, కార్యసిద్ధి ప్రాప్తించును, రా గం 10.8 ని॥మొ గం. 12.21 ని॥లు వరకు, వృశ్చిక లగ్నము, పున స్సంధానముహూర్త శుభదః రా గం 12-21 ని॥మొ గం. 2.27 ని.లు వరకు, ధనుర్లగ్నము, వివాహ ముహూర్త శుభదః, అహస్సు 29-54 రాహుకాలం, మ॥ గం. 12-0 ని॥మొ గం. 1-30 ని॥లు వరకు. ఉత్తరాభాద్ర 1 రవిః 2-46 కు 0-26 .

18—3—48

గురువారం, అష్టమి, రా, గం 12-51 ని॥లు వరకు, మృగశిర, వా, గం. 5-18 ని॥ల వరకు, రా, గం 1-13 ని॥లు మొ॥ గం. 2-44 ని॥ల వరకు,, వర్జం ఉదయాది, గం. 9-22 ని॥లు మొదలు, గం. 11.23 ని॥లు వరకు వృషభలగ్నము, వివాహ, వ్యాపార, వ్యవహారిక, ముహూర్త శుభదః రాహుకాలం, వ, గం 1.30 ని॥లు మొ॥ గం. 3.0 వరకు కు. 0-34 చ. 6—

19—3—48

శుక్రవారం, నవమి, రా, గం. 10-42 ని॥లు వరకు, ఆర్ద్ర పా గం. 4.0 ని॥ల వరకు, రా, తె గం. 3-20 ని॥లు మొ॥ గం. 4.50 ని॥లు వరకు వర్జం, రాహుకాలం, వ, గం. 10-30 ని॥లు మొ॥ గం. 12.0 ని॥ల వరకు, కు 0.42 చ 7—

— వర్షయోగము —

మాఘ, బ 7 వ్రి. వత్సరాంతమువరకు, మేఘ ద్వారమున, శుక్రసంచారము ఫాల్గుణ శు 3 లు అంగారకచలనము—

— వర్ష ప్రతిబంధకయోగము —

ఫాల్గుణ శు 4 వ్రి. వత్సరాంతమువరకు ఆశ్లేష యందు కుజ సంచారము—

— దేశారిష్టము —

తే 13-3-48 ది మొ॥ తే 28-4-48 ది వరకు, కుజుడు వ్యాళమను పేరుగల వక్రగతి కలవాడై యుండుటవల్ల, అతివృష్టి, అకాలపాతమునకు, అవకాశము—

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

వ్యాపారం బాబూ, ఇది వ్యాపారం!

లోకరీతి: బ్రిటిష్ రాజనీతి

—లోక వ్యాపారి.

ప్రపంచంలో బ్రిటిష్‌వ్రిల చిరంజీవికారని గిట్టనివారు వ్రచారంచేసినారు. కాని క్రిప్సు దొరవంటి రాజనీతి విశారదుడు, అర్ధికవేత్తలు వుంటగా ఆంగ్లసీమకు భయంలేదు. ఇదివరకు యూరప్‌లోని రాజకుటుంబములకు ముడిపెట్టి, లేదా కలహం కలిగించి బ్రిటిషు నాటకమాడింది. ఇప్పుడా తంత్రం ప్రయోజనంలేదు మార్కెట్‌లో ఎవరుముందుంటే వారే మొనగాడు. విధులుతైనా వ్యాపారి రాజ్యచక్రం త్రిప్పగలడు. ఆంగ్లేయులకు నెపోలియన్ బిరుదమే వున్నది: వ్యాపారిజాతి.

సోవియట్‌రష్యాకూ-బ్రిటిష్, అమెరికా ప్రభుత్వాలకు మధ్య వర్పొగడ్డివేస్తే భగ్గుమంటుతుందని అందరికీ తెలుసును. అటువంటి రష్యాతో బ్రిటన్ ఒక వ్యాపారపు ఒప్పందం చేసుకున్నది రాబోవు మేనెలలో తిరిగి రష్యాతో సంప్రదింపులు నడిపి, ఆదేశంలో అమితఎక్కువగావున్న ఆహారం, ముడి వరకులు క్రిప్సుదొర ఆంగ్లసీమకు తెప్పించే యోచన చేస్తున్నారు. ఐతే అందుకుబదులుగా రష్యాకు అవసరమైన వస్తువులు బ్రిటన్ చేయగలిగి వుండవలెను.

ఎగుమతివ్యాపారం బ్రిటనుకు ముఖ్యమైన జీవనాధారం. వస్త్రం తయారీ, వ్యాపారమేకాకుండా, వస్త్రం చేసే మరలను విశేషంగా బ్రిటన్ ఎగుమతి చేస్తుంది. ఇందువల్ల బ్రిటిష్ వస్త్రాలయ మార్కెటుకు దెబ్బతగలదా అనేసంశయం కలుగవచ్చును కాని ఈ ఎగుమతుల ద్వారా ఇతరదేశాలలో జరిగే పారిశ్రామిక ప్రయత్నంవల్ల ప్రజల కొనుగోలు శక్తి, జీవనప్రమాణం పెరుగుతవి. మరిన్ని వస్తువుల నాగరికం కోరే సామగ్రికి డిమాండ్ అధికమవుతుంది.

యూరప్‌లో పనిలేని వర్కర్లు చాలమంది మిగిలిపోయినారు. ఇ గ్లాండులో స్వచ్ఛంద సేవకులుగా వారు పనిచేయడానికి అంగీకరించారు. పోలిష్‌జాతి పనివారలు ఆంగ్లదేశంలోనే వుండిపోయినవారనే కులున్నారు. ఖైదీలుగావున్న జర్మనులు వున్నారు వీరంతా కలిసి వ్యవసాయానికి మళ్లకుంటే బ్రిటన్ ఈ సంవత్సరం చేయాలనుకున్నపని పూర్తి అవుతుంది.

లేబర్ కొంతను మరొక విధంగాకూడా ఇంగ్లాండులో పూర్తిచేస్తున్నారు. మహిళలను కచేరీలలోకి ప్రోత్సహించేటందుకై పగటిపూట శిశురక్షణ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్నది.

ఆయిల్ (చమురు) ఆంగ్లసీమలో ఎక్కడనైనా దొరుకునా అనే ఆలోచనలోకూడా ప్రభుత్వం వున్నది. నాల్గయిదు కంపెనీలు వెదుకుతున్నవి-ఆధారం కొంతకు. ఇప్పటికింకా ఎక్కడా చుక్క గోచరం కాలేదు.

ప్రభుత్వం బొగ్గుగనులను తీసుకున్నతరువాత ఉత్పత్తి హెచ్చింది. అనేక ప్రమాదాలు సంభవించినవి. పని సాగలేదు కొంతకాలం. ఐనప్పటికీ ఆదివరకటికంటె ఉత్పత్తి ఎక్కువగానేవుంది.

స్టూడియో వార్తలు

—(o)—

వైజయంతీవారి 'వింధ్యరాణి' రిలీజ్ అయిన కేంద్రాల్లోనే ఉపసంహారంకూడా జరిగినట్లు వార్తలు వస్తున్నై. ఉన్న పేరుకాస్తా ఊడిందేమో! అని వాపోతున్నారు సి. పి. సుబ్బారావుగారు. పుల్లయ్యగారు మళ్లీ ఆ పుష్పవల్లినే తెరకెక్కించి కనిపించుకుంటారట.

\+ + +

శోభనాచల పిక్చర్సువారి 'మదాలస'ను పసగా చూపించాలని చిత్రపునారాయణమూర్తిగారు దీర్ఘంగా ఆలోచిస్తున్నారట. కృష్ణవేణి, అంజలీదేవి, రఘురామయ్య నటీనటులు.

\+ + +

ఉమాపిక్చర్సువారు 'తప్పు'ను 'దండన'చేసి ఇంకా ఊరుకొనక 'కలికాలం'గా మార్చి షూటింగు సాగించారట! ఇందులో ఈసారి భానుమతి ఉమామహేశ్వరరావులు నాయికానాయకులుగా వస్తారట.

\+ + +

ఈస్టిండియా అద్దుపొందక్షన్సువారు తీయబూనుకున్న 'వస్తాదే మాబావ' చిత్రానికి అప్పుడే, గాంధీనగర్ అని పేరుమార్పటంకూడా అయింది. యువకులకు ఇందులో అవకాశంఇస్తే బాగుంటుందేమో అని అనుకుంటున్నారు.

\+ + +

లలితకళా పిక్చర్సువారి 'జయంత-జయపాల' ప్రొడ్యూస్‌చేయటానికి సన్నాహాలు జరుగుతున్నాయట. ఆదివివారిఆర్భాటం ప్రస్తుతం ఆఫీసు మంగళాకంనుంచి మాంబళానికి మార్చటంమాత్రం జరిగిందని మొన్న దాని తాయారుమనిషి చెప్పలేక చెప్పాడు.

\+ + +

మీర్జాపూర్ రాజాసాహేబ్‌గారి 'శ్రీరంగనీతి'కి అంజలీదేవి, నాగేశ్వరరావు ప్రధాన పాత్రలట. చిత్రం పూర్తికావచ్చిందట.

\+ + +

కాటూరి మోహన్ డైరక్షనుతో 'చంద్రవంక' ప్రారంభించారు. అందులో కాంచన అపరకాంచనమాలగా తయారవుతుందట!

\+ + +

పి. వెంకటరమణయ్యగారి నిర్వాహకత్వాన 'శక్తిమురన్న' తీయబోతున్నారు. నటీనటుల ఎన్నికలు త్వరలోనే తెలియగలవు. ——

గాజులు ఎంత బాగున్నవో చూడే:
ఎవరంగట్లోనవమ్మా?



గుండాల వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు
నగలవర్తకులు—నెల్లూరు.

మనవి

ఆనందసుధ సమస్త వ్యాధులకు 8 ఔ॥ సీసా రు 3—0—0.

ఆరోగ్యసుధ సమస్త సెగ సవాయి వ్యాధులకు మేహములకు 80 మాత్రలు రు 4—0—0.

స్త్రీసుధ స్త్రీల సమస్త వ్యాధులకు 80 మాత్రలు రు 4—0—0.

Note:- మా 250 రకముల మందులను మా గ్రంథములను మావద్దను మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగా నుండును.
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి :: (M.S. M. RY.)



శాస్త్రీయమైన
భృంగామలకతైలం
కల్పాశ్రమము :: నెల్లూరు

కామినియా నూనె [రిజిష్టర్డు]

శిరోజములకు మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును



ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుడు.

సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGENTS:-Anglo-Indian Drug & Chemical Co., BOMBAY, 2.

ఆసేతు హిమాచల పర్యంతం

మొదటి పేజీ కొరవ

హైదరాబాదును గురించి ఢిల్లీలో జరిగిన సంభాషణల వివరమై లాయక్ అలీ తిరిగివచ్చారు. ఇదివరలో కొన్ని పత్రికలవల్ల నైజాం నైజాంలో ముందైనా మార్పు చేసుకొనే తత్వం కనిపించుటలేదు. ఇంకా ఇండియా యూనియన్ మీద కాశీం రజ్వీగారాలు మరియూ మోగుతున్నాయి.

అంతేకాకుండా తన స్వతంత్రమైన ఉనికిని అలాగే నిరంతరాయంగా సంరక్షించుకోవటానికి నిజాం తన సైనికబలాన్ని విరివిగా హెచ్చింపచేసాడు. ఆయుధాలు, మందుగుండు సామగ్రి తయారుచేయటంలో నిమగ్నమైవున్నారు. నైజాం గారి యొక్క అపూర్వ విజయాలనుగురించి మార్చి 9 తేదీ పటేలు ఒక ప్రకటన చేశారు. ఆ ప్రకటనలో ఆయన ఇలా అన్నారు "ఇండియా ప్రభుత్వపు సైన్యాలు తన లక్ష్యాన్ని అనుకున్నదానికంటే ముందుగానే సాధించగలిగిన సౌభ్యహాయుత ప్రభుత్వం నెలకొల్పుతు స్వయంపోషకంగా వుంటలేని సంస్థానాలను సమ్మేళనం చేయటంలేదా అట్టి వానిని ఇండియా యూనియన్‌లో కలిపివేసుకొన డము త్వరితగతినిసాగుతూ, అపూర్వపరిణామం సిద్ధిస్తున్నది" అని అన్నారు.

ఇతర సంస్థానాల విషయంలో ఆయన మాటలకు పొంతన అర్థం వుండేట్లు కార్యాలు జరిగినా హైదరాబాదులో మొదటినుంచి సంస్థానాలకు ఎప్పుడో కాలుపెసింది అదికోసుంది హైదరాబాదే.

సంస్థానాధీశుల దేశభక్తిని గురించి సర్దారు పటేలు ప్రశంసించారు. పైగా సంస్థానంలోని ప్రజానాయకుల శాంతియుతంగా పరిష్కరింపబడుటకోసం సంస్థానాలలో శాంతిని భంగపరిచి ప్రజలను సంస్థానాధీశులకుగల సంబంధబాంధవ్యాలను ఆఘాతం కలిగించదగు రాజకీయాందోళనను ప్రారంభించవద్దని ప్రజానాయకులను పటేలు అర్థించారు. ఏమిటీ సంబంధబాంధవ్యాలు?

• • •

మార్చి 10 తేది మహ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతను ఇండియన్‌యూనియన్ ముస్లింలీగు కౌన్సిలుసమావేశం మద్రాసులో రాజాజ్రెటింగ్ హాలులో ప్రారంభమైనది. ఈ సమావేశంలో ముస్లింలీగు భవితవ్యాన్నిగురించి చర్చరాగలదు. రద్దుచెయ్యాలన్న వాదానికి ఎక్కువబలం వున్నట్లు తెలుస్తున్నది.

• • •

ఇండియా ప్రభుత్వానికిచెందిన తొమ్మిది రైల్వే కంపెనీలకు, వాటిలోని కార్మికులకుమధ్య కయలు చేరినపేచీసందర్భంలో మధ్యవర్తిగా నియమింపబడిన న్యాయరాజాధ్యక్షగారు తన తీర్పునివేదికను సంహాలను ప్రభుత్వంవారికి 17 మే 15 తేదీ అందజేశారు. ఆయన శిఫారసులను ప్రభుత్వం వారు విపులంగా పరిశీలిస్తున్నారు.

ఆయన శిఫారసులలో ప్రధానమైనవి. రైల్వే ఉద్యోగులను నాలుగు రకాలుగ విభాగ వర్గీకరించాలని ఈ వర్గీకరణ ప్రకారం మొదటిరకం ఉద్యోగులను నాలుగు షిఫ్టులలో పెట్టి ఒక్కొక్క షిఫ్టులో ఆరు గంటలుపైన పని చేసేటట్లును రెండవరకం ఉద్యోగులను మూడుషిఫ్టులక్రింద పెట్టి ఒక్కొక్క షిఫ్టు 8 గంటలు పనిచేసేట్లును మూడవరకంవారిని రెండుషిఫ్టులక్రిందపెట్టి ఒక్కొక్కషిఫ్టుకు 12 గంటలు పనిచేసేట్లును నాల్గవరకావారికి (పనిగంటల పరిమితి నియమింపబడలేదు) కొన్నిగంటలు పని చేయించేట్లును సంపాదించారు.

మొదటి రెండువరకాల ఉద్యోగులకు నవీనం వరుసగా 30 గంటలు మూడవరకం ఉద్యోగులకు 24 గంటలు ఒకరాత్రితోసహా, నాల్గవరకం ఉద్యోగులకు వెంట 48 గంటలు విరామం వుండాలని శిఫారసు చేయబడినది.

ఈ ఫలితంగా రైల్వేలు 70000 మంది కార్మికులను అదనంగా నియమించవలసి వచ్చును అంతేగాక ప్రభుత్వం ప్రతిసంవత్సరం అదనంగా కోట్ల రూపాయలు వ్యయం అదనపు వ్యయానికి గురి కావలసి వచ్చును.

• • •

బొంబాయి పార్లమెంటులో భారత విదేశాంగ విధానంమీద మార్చి 8 తేది చర్చజరిగినది. బడ్జెటు చర్చలో విదేశాంగవిధానం గురించి కామన్‌వెల్తు రాజ్యాలలో ఇండియనుల పరిస్థితిగురించి చర్చించటానికై ఆచార్యరంగా, సేట్ గోవిందదాసుగారలు రెండు కోత ప్రతిపాదనలుచేశారు.

రంగాగారు ఆ సందర్భంలో మాట్లాడుతూ రెండు ముఖ్యాంశాలు తెలియజేశారు.

ప్రపంచం ఈనాడు రెండు కూటాలమధ్య చీలిపోతున్నది. సోవియట్ రష్యాపై అమెరికా పరపళ్ళు తొక్కుతున్నది. ఈ పరిస్థితిలో "స్వార్థపరతమై పక్షపాతవిరహితమై సర్వ స్వతంత్రమైన" ఒక నిర్దిష్ట విధానాన్ని భారత ప్రభుత్వం అనుసరించాలి.

దక్షిణ అమెరికా మధ్యప్రాచ్యం, ఆగ్నేయ ఆసియా రాజ్యాలతో సన్నిహిత సంబంధాలను కలిగించుకొని మహోద్యమ సంఘాలను సంపుటించాలి.

కామన్‌వెల్తు రాజ్యాలలో తదితర దేశాలలో భారతీయుల నిర్భాగ్య పరిస్థితులను ప్రస్తావిస్తూ సేట్ గోవిందదాసుగారు మాట్లాడారు. ద ఆఫ్రికాలో మాలవర్ణ చట్టాన్నిగురించి అచట్టంవల్ల కెన్యా, ఉగాండా టాంగనీకా కాలనీలలో ఇండియనులపట్ల హింసలను గురించి తూర్పు ఆఫ్రికాలో ఇండియనులకు అపద్రవం కలిగించు ప్రత్యేక మోటారు వర్గాల ప్రవేశాన్నిగురించి, బర్మా, లంకలలో సమానపౌరసత్వ అవశ్యకత, ఫిజీ, మారిషస్, ట్రినిడాడ్ పశ్చిమ ఇండియా దీవులలోని పలన భారతీయుల ప్రత్యేక కష్టాలనుగురించి వాటి నివారణకు ఇండియా ప్రభుత్వం అవలంబింపవలసిన పైఖరిని గురించి ఆయన ప్రస్తావించారు.

కూడదన్నారు. సంతానంగారలు కూడా ఈ చర్చలో పాల్గొని ఉపయోగకరమైన సలహాలిచ్చారు. కుంజ్రూగారన్నారు "ఇండియా ఇంతవరకు పరిపూర్ణమైన స్వతంత్రదేశంగా వ్యవహరించింది. మన ప్రతినిధులు ప్రతిసమయంలో స్వేచ్ఛగా ప్రసంగించటానికి వెనుకాడలేదు. ఇదిమనకు అన్నివేళలా ఉపకరించదనే నా భయం. మన ప్రభుత్వ అవలంబిస్తున్న విధానం ఉన్నతాదర్శంతో కూడుకొని ఇండియా హక్కులను రక్షించి ప్రపంచజాతులలో ఉన్నతస్థానం చేకూర్చేందుకు కలిగినా వాటిని సాధించటానికి శక్తియుక్తులు ప్రదర్శించాలి."

పంతానంగారు మాట్లాడుతూ వీటోవిషయంలో ఇండియా ప్రతినిధులు అనిర్దిష్టపైఖరి అవలంబించడం చాల కోపనీయమని మూడోప్రపంచయుద్ధం రాకుండా అరికట్టడానికి ఇండియా శాయశక్తులామిత్రరాజ్యసమితిలో ప్రయత్నించాలన్నారు.

"ప్రాక్ప్రతీకాల సమయానుకూల పరివర్తనద్వారా విజయం సాధించాలనే దృక్పథంతో పరిశీలించినప్పటికి చిత్తశుద్ధితోగల స్వతంత్ర బుజామార్గమే అత్యుత్తమంగా కనబడుతున్నదని చర్చకు సమాధానమిస్తూ నెహ్రూ చెప్పారు.

విదేశ సాయుధబలసంపత్తినిచూచి, బెదురుతో న్యాయమైన స్వతంత్ర మార్గాన్ని వీడబోమని నెహ్రూజీ ఉద్ఘాటించారు.

ధాన్యంరవాణామీద

ఒక తాలూకానుండి ఒక తాలూకాకు

నిర్బంధాలు తొలగవలెను

నెల్లూరు జిల్లాలో నెల్లూరు, కోవూరు 2 తాలూకాలలో డెల్టా ప్రాంతమాత్రం పండినది. దక్షిణ ప్రాంతమంతా పూర్తిగా మెండిపోయి తిన తిండిలేక మహాబాధ పడుతున్నారు.

ఉత్తర తాలూకాలలో కొన్నిచోట్ల మెట్టపంటలు పండినను వరిధాన్యం మాత్రం అక్కడాగూడా పండలేదు. కావున డెల్టాలోని మిగులు ధాన్యం తక్కిన అన్ని తాలూకాలకు నిరాఘాటంగా రవాణా అయితే గాని తిండికి వీలుండదు. అదిగాక వచ్చేసంవత్సరం వ్యవసాయంసాగి తిరుగా పంటలు పండేదాకా యీ డెల్టా ధాన్యంమీదనే ఆధారపడవలసియున్నది.

కాని మిగులు డెల్టాలోనుండి 20 వేల టన్నులు మాత్రం మదరాసుకు యీ సంవత్సరము ఎగుమతి చేయవలసినట్లు ప్రభుత్వ వుత్తర్వు. అందుకోసం ప్రొక్యూర్‌మెంటుకు అత్యంతరం కలుగుతుందనే భ్రమలో అధికారులు మిగులు ప్రదేశాలనుండి తరుగు ప్రదేశాలకు అనుమతిలేనిదే ఎగుమతి చేయగూడదంటున్నారు.

దాన్తో బ్లాక్‌మార్కెట్ జాస్తికావడం, ప్రజలకు ఆహారానికి ధాన్యం లభించకపోవడం ఏర్పడినది. దీనిమీద శాసనసభ్యులు బద్దెపూడి వెంకటనారాయణ రెడ్డి, షణ్ముగం, పెరుమాళ్ళనాయుడుగార్లు ఆహార మంత్రి, ప్రధానిగార్లవద్దకువెళ్ళి దీన్ని రద్దుచేయమని కోరారు. ప్రధానిసుముఖుడేనంటారు. ఆహార మంత్రిగూడా ప్రొక్యూర్‌మెంటుకు యిబ్బంది లేకుంటే తనకేమీ ఆక్షేపణలేదంటారు. జిల్లా అధికార్ల సంజాయిషీకి సరిగ్గా లేదు.

శాసనసభలో ప్రశ్న.

ఈ విషయంమీద 8-3-48 తేది శాసనసభలో బడ్జెటు చర్చ సందర్భంలో బద్దెపూడి వెంకటనారాయణరెడ్డిగారు యీక్రింది విధ ప్రశ్న వేసినారు.

"నెల్లూరుజిల్లాలో ప్రస్తుతము అమలులోవున్న ఇంటర్ తాలూకా (ఒక తాలూకానుండి మరొక తాలూకాకు) నిషేధముండుటవల్ల ప్రజలు తిండికి యిబ్బందిపడుచున్నందున సదరు నిషేధము తొలగించువిషయమై నెల్లూరు జిల్లా శాసనసభ్యులయిన మేము ఆహార శాఖామంత్రి గారికి నివేదించిన విషయమునుగురించి వారేమి నిర్ణయమునకు వచ్చినది తెలుపవలసినదిగా కోరుచున్నాము."

సమాధానము

పై ప్రశ్నకు ఆహారశాఖా మంత్రిగారు యీక్రింది సమాధానమును చెప్పిరి.

"ప్రస్తుతము జిల్లానుండి ప్రొక్యూర్ చేయతగినవి 20 వేల టన్నుల ధాన్యమున్నదనియు, అనిషేధము తొలగించిన ప్రొక్యూర్ చేయుటకు అవకాశముండదనియు, అయితే మిగులు ధాన్యము జిల్లా దాటిపోకుండా తగువసతులు కలుగజేసి తర్వాత మిగులును సేకరించి నిషేధము తొలగించవచ్చుననియు, ఈ పరిస్థితులు గమనించి తగు యేర్పాట్లుచేయుటకు జిల్లా కలెక్టరుకు అవకాశమివ్వబడినదనియుచెప్పిరి.

• • •

ఈ విషయములనుగూర్చి మంత్రి శ్రీ భక్తవత్సలం, గోపాలరెడ్డిగారలు 7 తేది నెల్లూరు వచ్చినప్పుడు నెల్లూరు కాపరిలోగూడారాలామంది చెప్పుకొనగా వారుగూడా శ్రద్ధవహిస్తున్నారు. కాని జిల్లా కలెక్టరు తమనెత్తినబెట్టిన ప్రొక్యూర్‌మెంటుకు యిబ్బంది వస్తుందేమోనని సందేహించేటట్టున్నది. ప్రొక్యూర్‌మెంటు అయిన తర్వాత నిర్బంధం తొలగిస్తామంటారు. కాని మిగులు యావన్మందీ శిలా వెయ్యటమన్నది కార్యత నెర్వేరినట్లైతే యీనిర్బంధం తొలగించవచ్చును. కలెక్టరు జిల్లానాయకులతో సంప్రదించి యీ నిర్బంధవిధానము తొలగించవలెను. లేకుంటే రైతులు, కూలీలు మాడిపోతారు. దొంగ వ్యాపారం, మధ్య దళారీలలాభం, వచ్చేసంవత్సరం వ్యవసాయం కుంటుబడుతుంది. అందరూ జాగ్రత్త వహించవలెను. పెద్దతాలూకాలన్నీ కలిసి సభ జరిపి తీర్మానించుకొని సాగించవలెను.

— మా సదాప్రీమి విలేఖరి.

పల్నాటి - యుద్ధం

మూడవ వారం

హోరాహోరి జరుగుచున్నది.

జూదం రాజ్యాలు పోగొడతవి. ఆ జూదం విషాతోనే ధర్మరాజు రాజ్యమేగాదు ధర్మపత్ని ద్రౌపదినిగూడ పోగొట్టుకున్నాడు.

పల్నాటి యుద్ధంలో బ్రహ్మనాయుడు కోడిపందెములాడి రాజ్యాన్ని పోగొట్టుకొని యేడేండ్లు వనవాసం పోయినాడు.

పల్నాటి యుద్ధంనాటి కోళ్ళు. వాటి రోషం. వాటి పోట్లాట చూస్తుంటే మన నెత్తురు వుడుకెక్కిపోతుంది. ఆ రోషంలో మనకు అణుమాత్రమన్నా వుండేవాలు.

మీకు పౌరుషముంటే

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట

మణీటాకీస్

లో యీదృశ్యాన్ని చూడండి.

దీనితోటి గాంధిగారు దక్షిణాఫ్రికాలో సత్యాగ్రహం ప్రారంభించినప్పటి నుండి చిత్రం చూపించబడును.

Printer, Publisher & Managing Editor N. V. Rama Naidu, Zamin Ryot Power Press 176 DanduvariSt. & 99 Thipparajuvari St, Nellore.